# ప్రజాశక్తి

ఆదివారం 2 మార్చి 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

ఎస్ఆర్ఆర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

## ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- మొత్తం విద్యార్థులు 65,505 మంది
- పరీక్షల రాసింది 64,060
- గైర్హాజరు 1,445
- పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ లక్ష్మీశ

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ), కలెక్టరేట్ (కృష్ణా) :** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం శనివారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. తెలుగు/ సంస్కృతం/ హిందీ/ ఉర్దూ పరీక్షలకు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో మొత్తం 65,505 మంది విద్యార్థులకుగాను 64,060 మంది పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 1,445 మంది గైర్హాజరయ్యారు. జిల్లాల వారీగా చూస్తే... ఎన్‌టిఆర్ జిల్లాలో 40,695 మందికిగాను 39,737 మంది హాజరయ్యారు. 958 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్ బందాలతోపాటు పలు సిటింగ్ స్క్వాడ్స్ విధుల్లో పాల్గొన్నాయి. అలాగే కష్ణాజిల్లాలో మొత్తం 24,810 మందికిగాను 24,323 (98.03 శాతం) మంది హాజరయ్యారు. 487 మంది గైర్హాజయ్యారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ విజయవాడలోని ఎస్ఆర్ఆర్-సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమవుతాయి.

## 6న మహిళా దినోత్సవ పోటీలు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంబివికె, సేఫ్, తరుణీతరంగాలు, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, స్పృహాప్తి, భారత మహిళా మండలి, జన శిక్షణా సంస్థాన్ సంయుక్త ఆధ్వర్యాన ఈనెల 6వ తేదీన వివిధ అంశాలపై నిర్వహించే పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. గవర్నరుపేట బాలోత్సవం 4వ అంతస్తులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోటీల వివరాలను నిర్వాహకులు వెల్లడించారు. అభ్యుదయ పాటల పోటీలు, సమానత్వం - సాధికారత అంశంపై కవితల పోటీలు, చిత్ర కళా పోటీలు మూడు కేటగిరీలుగా పోటీలు నిర్వహిస్తారు. లింగ సమానత్వం (మహిళలు), కృత్రిమ మేధస్సు లాభనష్టాలు (కాలేజి విద్యార్థులు), శ్రామిక మహిళల పనులు - పని గంటల సమస్యలు (శ్రామిక మహిళలు) అంశాలు ఉంటాయి. పోటీలు ఈనెల 6వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి ప్రారంభమవుతాయి. చిత్రకళా పోటీల్లో పాల్గొనే వారు చిత్రాన్ని ఇంటి వద్దే గీసి తీసుకురావాలి. ఏ పోటీల్లో పాల్గొంటున్నారో పూర్తి వివరాలను ఇక్కడ పేర్కొన్న వాట్సప్ నెంబర్లను ఈనెల 4వ తేదీనాటికి పంపాలని నిర్వాహకులు కోరారు. అరసవల్లి సంధ్య ఆర్టిస్ట్ : 8888244344, కె.గీత : 9291603475, ఓ.పావని : 964217474 5కు పంపాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరణలోఎంబివికె నుండి కె.స్వరూపరాణి, పి.విజయ, కె.గీత, నందిని, ఎ.గిరిధర్ (ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్), ఎ.పూర్ణిమ (డైరెక్టర్, జన శిక్షణా సంస్థాన్), ఉషారాజ (సేఫ్) పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణలో కె.స్వరూపరాణి, పి.విజయ, ఎ.గిరిధర్, ఎ.పూర్ణిమ తదితరులు

# రేపు ఎంఎల్‌సి ఓట్ల లెక్కింపు

- 28 టేబుళ్లు ఏర్పాటు
- 900 మంది సిబ్బంది నియామకం
- రెండు విడతలుగా శిక్షణ
- మొదటి ప్రాధాన్యత ఓటుపై ఉత్కంఠ !

కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ సతీష్

**ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం జరగనుంది. ఫిబ్రవరి 27న జరిగిన ఎన్నికల్లో పోలైన ఓట్లను లెక్కించేందుకు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నేతృత్వంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. గుంటూరు ఏసీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఇప్పటికే 483 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులను భారీ బందోబస్తు మధ్య భద్రపరిచారు. ఓట్ల లెక్కింపులో పాల్గొనే సిబ్బందికి రెండు విడతలుగా శిక్షణ ఇచ్చారు. మొత్తం 25 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ప్రధాన పోటీ టిడిపి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పిడిఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్‌సి కె.ఎస్ లక్ష్మణరావు మధ్యే నెలకొంది. దీంతో మొదటి ప్రాధాన్యత ఓటుపై తీవ్ర ఉత్కంఠ ఏర్పడింది. ఎంఎల్‌సి ఎన్నికల్లో పోలింగ్ శాతం భారీగా పెరగటంతో ఓట్ల లెక్కింపు సోమవారంతో పూర్తయ్యే అవకాశం లేదని, మంగళవారం కూడా కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 3,47,116 మంది ఉండగా, 2,41,502 మంది ఓటు వేశారు. మొత్తంగా 59.57 శాతం ఓట్లు పోలయ్యాయి. ఈనేపథ్యంలో ఓట్ల లెక్కింపునకు మొత్తం 28 టేబుళ్లు ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపులో దాదాపు 900 మంది పాల్గొననున్నారు. మొత్తం మూడు విడతలుగా లెక్కింపు సిబ్బంది విధులకు హాజరు కానున్నారు. ప్రతి టేబుల్ వద్ద ఉండే లెక్కింపు సిబ్బందితోపాటు టేబుల్ సూపర్ వైజర్, రో ఇన్చార్జి (టేబుల్ లైన్), సూపర్ వైజర్ పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలని రిటర్నింగ్ ఎన్నికల అధికారి ఎస్.నాగలక్ష్మి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నందున మొదటి ప్రాధాన్యత ఓటు ప్రాధాన్యతను సంతరించుకుంది. దీంతో లెక్కింపుపై నిశిత పరిశీలన చేయాల్సి ఉంటుంది. మొదటి ప్రాధాన్యతలో విజయం సాధించాలంటే మొత్తం పోలైన ఓట్లలో 50 శాతం ఓట్లు కన్నా ఒక్క ఓటు అదనంగా రావాలి. ఈనేపథ్యంలో మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సమయానికి నిర్దేశిత ఆధిక్యత రానప్పుడు పోటీలో ఉన్న అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థుల తదుపరి ప్రాధాన్యత ఓట్లను పరిగణలోకి తీసుకుంటూ దిగువ నుంచి ఎలిమినేషన్ ప్రాసెస్‌లో లెక్కింపు ప్రక్రియను కొనసాగిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓట్లకు సరిపోను 50 శాతానికి మించి ఓట్లు రానప్పుడు రెండో ప్రాధాన్యతలో అభ్యర్థులు గెలుపొందే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో కౌంటింగ్ ప్రక్రియలో తీవ్ర జాప్యం జరిగే అవకాశం ఉంది. 2007, 2013, 2019లో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా లెక్కింపు ప్రారంభమైన తర్వాత రెండో రోజు సాయంత్రానికి ఫలితాలు ఖరారయ్యాయి. ఇదే రీతిలో ఈసారి కూడా మంగళవారం తుది ఫలితాలు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. మొదటి ప్రాధాన్యతలో ఏమాత్రం తేడా వచ్చినా తదుపరి ఆధిత్యంలో ఉన్న అభ్యర్థి రీకౌంటింగ్ కోరితే మొత్తం ప్రక్రియలో తీవ్రజాప్యం జరిగే అవకాశం ఉంది.

ముఠా నుండి స్వాధీనం చేసుకున్న పిల్లలను పరిశీలిస్తున్న పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు

## పిల్లల విక్రయ ముఠా అరెస్టు

### ముఠా సభ్యులంతా మహిళలే

**ప్రజాశక్తి - విజయవాడ :** పిల్లలను అక్రమంగా విక్రయిస్తున్న ముఠాను విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు. ఐదుగురు మహిళలను అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి విక్రయించడానికి ఉంచిన ముగ్గురు పిల్లలను స్వాధీనం చేసుకున్నారు. ఒక బాబుని విక్రయించగా వచ్చిన రూ.4 లక్షలను కూడా స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో విజయవాడ సితార సెంటరుకు చెందిన బగళం సరోజిని, అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన షేక్ సైదాబీ, ప్రకాష్‌నగర్‌కు చెందిన కొవ్వరపు కరుణ, పెదాల శిరీషలను అరెస్టు చేశారు. నిందితులపై సిఆర్ నెంబర్ 78/2025 అండర్ సెక్షన్ 143 బిఎన్ఎస్, 81, 87 ఆఫ్ జెజె యాక్ట్‌గా కేసు నమోదు చేశారు. నిందితుల వివరాలను, పిల్లలను విక్రయిస్తున్న వివరాలను ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు మీడియాకు వెల్లడించారు. నిందితులను మీడియా ముందు ఉంచారు. ఈకార్యక్రమంలో డిసిపిలు గౌతమీ షాలి, కె.జి.వి.సరిత, ఎడిసిపిలు జి.రామకష్ణ, ఏ.శ్రీనివాసరావు, ఎసిపిలు కె.లతాకుమారి, స్రవంతి రాయ్ తదితరులు పాల్గొన్నారు.

### రంజాన్ వేళలు

02-03-2025 ఆదివారం
సహర్ (ఉదయం) : 5.08
ఇఫ్తార్ సాయంత్రం : 6.19
03-03-2025 సోమవారం
సహర్ (ఉదయం) : 5.07

## స్పోర్ట్స్ మీట్‌లో ఆయుర్వేద విద్యార్థులకు బహుమతులు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో ప్రతిభ చూపిన డాక్టర్ ఎన్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థుల అభినందన సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సాయి సుధాకర్ విద్యార్థులను అభినందించారు. ఏలూరు జిల్లా పత్తిపాడులోని ఏఎస్‌ఆర్ హోమియోపతి వైద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో ఫిబ్రవరి 24 నుండి 26 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు వాలీబాల్, రన్నింగ్, షార్ట్ పుట్, లాంగ్ జంప్ తదితర విభాగాల్లో బహుమతులు అందుకున్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ఎన్టీయార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం స్పోర్ట్ సెక్రటరీ డాక్టర్ ఈ. త్రిమూర్తి, డాక్టర్ ఎన్‌ఆర్‌ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌లు డాక్టర్ నిర్మలా జ్యోతి బాయి, కోలా విజయ కుమారి, స్పోర్ట్ ఇన్చార్జి డాక్టర్ డి. అనిల్ కుమార్ పాల్గొన్నారు.

### గ్రామ పంచాయితీ కార్యాలయం-గణపేశ్వరం
నాగాయలంక మండలం
**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం. నిల్/2025** **తేది: 01-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, గణపేశ్వరం గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 04-03-2025 తేది ఉదయం గం. 10-30 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 1-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | టెండరు కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వహణ-2 (ఇద్దరు) | ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | వీధి దీపాల రిపేరు పనుల నిర్వహణ | -డిటో- | -డిటో- |

**నోట్:** 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

**సం॥ పి. మల్లిఖార్జునరావు**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామపంచాయితీ, గణపేశ్వరం**

### గ్రామ పంచాయితీ కార్యాలయం-పర్రచివర
నాగాయలంక మండలం
**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం. నిల్/2025** **తేది: 01-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, పర్రచివర గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. ది. 04-03-2025 తేది ఉదయం గం. 11.00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 3-00 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | టెండరు కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వహణ | ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | వీధి దీపాల రిపేరు పనుల నిర్వహణ | -డిటో- | -డిటో- |
| 3. | చేతిపంపుల రిపేరుపనులు నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వహణ | -డిటో- | -డిటో- |

**నోట్:** 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

**సం॥ పి. మల్లిఖార్జునరావు**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామపంచాయితీ, పర్రచివర**

### గ్రామ పంచాయితీ కార్యాలయం-నంగేగడ్డ
నాగాయలంక మండలం
**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం. నిల్/2025** **తేది: 01-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, నంగేగడ్డ గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 05-03-2025 తేది ఉదయం గం. 10.30 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 3-30 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | టెండరు కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వహణ మరియు కార్యాలయ పనుల నిర్వాహణ | ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ | -డిటో- | -డిటో- |

**నోట్:** 1. గతంలో గ్రామ పంచాయితీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

**సం॥ పి. మల్లిఖార్జునరావు**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామపంచాయితీ, నంగేగడ్డ**

### గ్రామ పంచాయితీ కార్యాలయం-భావదేవరపల్లి
నాగాయలంక మండలం
**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం. నిల్/2025** **తేది: 01-03-2025**

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం, భావదేవరపల్లి గ్రామ పంచాయితీ నందు 2025-26 సం॥మునకు గాను కాంట్రాక్టు పద్ధతిపై ఈ క్రింది తెల్పిన పనులు చేయుటకు గాను ది. 05-03-2025 తేది ఉదయం గం. 11.00 ని॥కు గ్రామ పంచాయితీ కార్యాలయంలో సీల్డు వేసిన టెండర్లు స్వీకరించబడును. స్వీకరించిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 2-30 ని॥లకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన విషయాలు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | టెండరు కాలపరిమితి | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | ట్యాంకు ఆపరేటర్ పనుల నిర్వాహణ-2 (ఇద్దరు) | ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | వీధి దీపాల రిపేరు పనుల నిర్వాహణ | -డిటో- | -డిటో- |
| 3. | పారిశుధ్య పనుల నిర్వాహణ | -డిటో- | -డిటో- |

**నోట్:** 1. గ్రామ పంచాయితీలో గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2. గ్రామ పంచాయితీ నిధుల నిల్వలను బట్టి చెల్లింపులు చేయబడును. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు గ్రామ పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు. 4. పైన తెలిపిన పనులు కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపవలెను.

**సం॥ పి. మల్లిఖార్జునరావు**
**పంచాయితీ కార్యదర్శి**
**గ్రామపంచాయితీ, భావదేవరపల్లి**

### SUIT SUMMONS
**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: PARCHUR Mandal Parchur, Bapatla District, Andhra Pradesh**
**O.S.No. 5/2020**

Between:-
Anjani Traders, Parchur, Rep.,
by its Proprietor: Lagadapati Venkaiah
..........Plaintiff
and
Dautta's Spinning Mills,
Torragudipadu Road,
Magallu village, Nandigama Mandal,
Krishna District and others ....Defendants
**To**
**D6)** Bandaru Sambasiva Rao,
S/o Raghavaiah, R/o House No.7-61A,
Kishi College Road, Rytupet,
Nandigama via, Krishna District-521185.

Whereas the above plaintiff has instituted a suit against you for recovery of money and you are here by summoned to appear in this court in person or by a pleader duly instructed, and able to answer all material questions relating to the suit on the 10th day of March, 2025 at 10.30 a.m. and file your objections if any.Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.

**Date of hearing: 10-03-2025**
**(BY ORDER OF THE COURT)**

**RAVI SATYANARAYANA**
**RAVI SRINIVASA RAO**
**CH.SREERAM**
**Advocates, Parchur.**
**Parchur**

<u>నోటీసు</u>

### మహారాజశ్రీ గౌరవనీయులైన 15వ అదనపు జిల్లా జడ్జి, నూజివీడు వారి కోర్టులో
**<u>ఐ.ఎ.నెం. 363/2023 ఇన్</u>**
**<u>ఎ.యస్.నెం. 48/2018</u>**

**బిట్వీన్ :**
రాయల వెంకటేశ్వరరావు (డైడ్) వగైరాలు
...పిటీషనర్స్/అప్పిలెంట్స్
**మరియు**
రాయల కృష్ణకుమారి మరియు ముగ్గురు
...రెస్పాండెంట్స్/ రెస్పాండెంట్స్
<u>టూ:</u>
ఆర్1. కలపాల కృష్ణకుమారి
భర్త: (లేటు) రామకృష్ణ, హిందూ, వయస్సు: 62 సం.లు, ఆస్థి, తారకరామా నగర్, మైలవరం గ్రామం మరియు మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు ఐ.ఎ. 363/2023లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు పైన పేర్కొనిన శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గాను వాయిదా **ది. 17-03-2025వ తేదీ** అయి వున్నది. సదరు తేదీ **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా మీ తరపున న్యాయవాది గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షము నందు తీర్పు ఇచ్చెదరు.

(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

**వాయిదా తేదీ: 17-03-2025**

**మన్నం రమేష్**
నూజివీడు — డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది
ది.01-3-2025 — నూజివీడు
సెల్ నెం: 94402 57636

### గ్రామపంచాయతీ కార్యాలయం, చోరగుడి
**పమిడిముక్కల మండలం, కృష్ణాజిల్లా**
**టెండరు ప్రకటన**

**ఆర్.ఓ.సి. నెం.నిల్ /2025** **తేది : 01-03-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, చోరగుడి గ్రామపంచాయతీ నందు 2025-26వ సం॥నకు అనగా ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిన రోజువారీ వేతనంపై ఈ దిగువ విధులు నిర్వర్తించుటకుగాను ది. 05-03-2025 బుధవారం ఉదయం 11-00 గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి అనుమతి పొందన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 12-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. మిగిలిన షరతులు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరము | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా నిర్వహణకు ఇద్దరు (2) | ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | వీధి లైట్లు నిర్వహణకు ఒకరు (1) | - డిటో - | - డిటో - |

**సం/- టి.వి.రమణ, పంచాయతీ కార్యదర్శి,**
**చోరగుడి గ్రామపంచాయతీ.**

### గ్రామపంచాయతీ కార్యాలయం, గురజాడ
**టెండరు ప్రకటన**

**ఆర్.సి. నెం.నిల్ /11-02-2025** **తేది : 11-02-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, గురజాడ గ్రామపంచాయతీ పరిధిలో 2025-26వ సం॥నకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పనులు నిర్వర్తించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 06-03-2025 గురువారం మధ్యాహ్నం 12-30గం.లకు పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. సదరు టెండర్లను అదేరోజు మధ్యాహ్నం 2-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పనివివరము | పనికాలము | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | మంచినీటి సరఫరా నిర్వహణకు ట్యాంక్ ఆపరేటర్‌గా ఇద్దరు వ్యక్తుల సేవలు (2) | ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు | రూ.1000/- |
| 2. | స్వీపరు సేవకు ఒక వ్యక్తి (1) | - డు - | రూ.1000/- |
| 3. | వీధి దీపముల సేవకు ఒక వ్యక్తి (1) | - డు - | రూ.1000/- |

**కార్యదర్శి నోట్ :-** 1) గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు జరుపబడును.
2) గతంలో అనుభవం వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3) టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయతీకి పూర్తి అధికారం కలదు.
4) ధరావత్తు చెల్లించి రశీదు జతపర్చవలెను.
5) 50 సం॥ల లోపు వయస్సు ఉన్నవారు మాత్రమే అర్హులు.
6) గ్రామపంచాయతీ వారి ఆమోద మేరకు టెడర్లు ఖరారు పర్చబడును.

**సం/- వి.భార్గవి, పంచాయతీ కార్యదర్శి,**
**గురజాడ గ్రామపంచాయతీ, పమిడిముక్కల మండలం.**

### గ్రామ పంచాయతి కార్యాలయము, మంటాడ
**టెండరు ప్రకటన**

**ఆర్.ఒ.సి.నెం. నిల్/2025** **తేది:01-03-2025**

కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, మంటాడ గ్రామపంచాయతి పరిధిలో 2025-2026 సం॥మునకు అనగా ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై రోజువారీ వేతనంపై ఈ దిగువ విధులు నిర్వర్తించుటకు గాను ది. 06-03-2025 గురువారం ఉదయం గం. 11.00 పంచాయతి కార్యదర్శి గారిచే గాని వారి అనుమతి పొందినవారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదేరోజు హాజరైన టెండరు దారుల సమక్షంలో గం. 12-00 లకు టెండరు దారుల సమక్షంలో తెరువబడును. మిగిలిన షరతులు కార్యాలయము పని చేయు వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

| వ.నెం. | పని వివరము | కాలము | ధరావత్తు రూ. |
|---|---|---|---|
| 1. | ట్యాంక్ ఆపరేటర్లు -7 | ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు | రూ.1000/- లేదా హామీపత్రం |
| 2. | ప్లంబర్-1 | | |
| 3. | ఎలక్ట్రీషియన్-1 | -డిటో- | |
| 4. | స్వీపరు-1 | - డిటో- | |

**(సం)టి.వి.రమణ,**
**పంచాయతి కార్యదర్శి**
**గ్రామ పంచాయతి, మంటాడ.**

### గ్రామపంచాయతీ కార్యాలయం, పోలుకొండ
**నందివాడ మండలం, కృష్ణాజిల్లా**
**టెండరు ప్రకటన**

కృష్ణాజిల్లా, నందివాడ మండలం, పోలుకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఈ దిగువ షెడ్యూలు దాఖలా పనులు నిర్వహించుటకు రేటు కాంట్రాక్టు పద్ధతిపై ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలం పనిచేయుటకు వ్యక్తుల సేవలు నిమిత్తం సీల్డు టెండర్లు ఆహ్వానించడమైనది. ఆసక్తి గల వ్యక్తుల నుండి ది. 31-03-2025 ఉదయం 11-30 గం.ల లోపు గ్రామపంచాయతీ కార్యదర్శి గారిచేగానీ వారి అనుమతి పొందిన వారిచేగానీ టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్న 2-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు దాఖలు చేయువారు ముందుగా దరఖాస్తు చేసుకొని ఈ కార్యాలయం నందు టెండరు షెడ్యూలు పొంది, నిర్ణీత ధరావత్తు సొమ్ము చెల్లించి, రశీదును టెండరు షెడ్యూలుకు జతపరిచి టెండరు దాఖలు చేయవలెను. టెండరు షరతులు మరియు ఇతర వివరములు గ్రామపంచాయతీ కార్యాలయ పనివేళల యందు పొందవచ్చును. ఏ విధమైన ముందస్తు నోటీసు లేకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు దిగువ సంతకందారు అధికారం కలిగి వున్నారు.

**షెడ్యూలు**

**పోలుకొండ గ్రామపంచాయతీ పరిధిలో 2025-26 సం॥నకు అనగా ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు కాంట్రాక్టు పద్ధతిపై ఈ దిగువ తెలిపిన పునలకు వ్యక్తుల సేవలు నిమిత్తం**

| వ.నెం. | పనివివరము | వ్యక్తుల సంఖ్య | ధరావత్తు |
|---|---|---|---|
| 1. | స్వీపర్లు | 4 | 1000/- |
| 2. | ట్యాంకు వాచర్ | 2 | 1000/- |
| 3. | ఎలక్ట్రీషియన్ | 1 | 1000/- |

గమనిక : గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. గ్రామపంచాయతీ నిధుల లభ్యతను బట్టి జీతభత్యములు ఇవ్వబడును. టెండర్లను స్వీకరించుటకు, నిరాకరించుటకు ఏ కారణం చేతనైనను రద్దుచేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు. వ్యక్తిగత టెండర్లను మాత్రమే స్వీకరించబడును. ఏజెన్సీ ద్వారా స్వీకరించబడవు.

**సం/- శ్రీమతి మానేపల్లి ఝాన్సీకుమారి**
**సర్పంచ్**
**గ్రామపంచాయతీ, పోలుకొండ**

**సం/- ఎస్.విమలకుమారి**
**పంచాయతీ కార్యదర్శి**
**గ్రామపంచాయతీ, పోలుకొండ**

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరులో ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఆకునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల,ఏ జి అండ్ ఎస్ జి ఎస్ కళాశాల, నారాయణ విశ్వశాంతి కళాశాలలో ఆరు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. నిర్ణీత సమయం కన్నా ఒక్క నిమిషం ఆలస్యమైన పరీక్షకు అనుమతించబోమన్న హెచ్చరికలతో పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ఉదయం ఎనిమిది గంటలకే చేరుకున్నారు. ప్రథమ సంవత్సరంలో 2425 మంది విద్యార్థులకు గాను2303 విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షకు కస్టోడియనులు గా సోమయ్య చౌడయ్య వ్యవహరించారు. **ప్రజాశక్తి-గన్నవరం :** ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం గన్నవరం మండలంలో ప్రశాంతంగా మొదలయ్యాయి. మొదటి సంవత్సరం విద్యార్థులకు తెలుగు పరీక్ష జరిగింది. ఉదయం 8:30 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉత్సాహంగా హాజరయ్యారు. 9 గంటలకు పరీక్ష ప్రారంభమైంది. కేసరపల్లి వికేఆర్ కళాశాలలో 550 మంది విద్యార్థులు పరీక్షకు రావాల్సి ఉండగా 528 మంది వచ్చారు. 22 మంది గైర్హాజరయ్యారు. అదేవిధంగా గన్నవరంలోని చైతన్య కాలేజీలో 218 మంది విద్యార్థులు పరీక్షకు రావాల్సి ఉండగా 209 మంది వచ్చారు. 9మంది గైర్హాజరయ్యారు. పటిష్ట బందోబస్తు మధ్య పరీక్షలు ప్రారంభమయ్యాయి. **ప్రజాశక్తి-నందివాడ :** మండలంలోని రుద్రపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తొలి రోజు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 63 మంది పరీక్షలు హాజరయ్యారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామని రుద్రపాక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. **ప్రజాశక్తి - గుడివాడ :** పట్టణంలో ఐదు కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమైయ్యాయి. ఉదయం 8.30గంటలకు పరీక్ష కేంద్రంలోని విద్యార్దులకు అనుమతులిచ్చారు. పరీక్ష హాల్‌లోపలికి సెల్ ఫోన్‌లు, స్మార్ట్ వాచ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరములు నిషేధించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. సోమవారం నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

గన్నవరం మండలంలో..

ఉయ్యూరు మండలంలో..

గుడివాడలో...

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్( గన్నవరం) :** బాపులపాడు మండలం కొయ్యూరు గ్రామంలో శనివారం రేషన్ బియ్యంను సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు. డిటి ప్రధాన్ ఆధ్వర్యంలో అధికారులు వెళ్లి రేషన్ బియ్యం తరలింపును అడ్డుకున్నారు. కొయ్యూరు గ్రామంలో రాంబాబు అనే వ్యక్తి స్థలంలో దొరికిన 16 క్వింటాలు (32 కట్టలు) బియ్యంను సీజ్ చేశారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## గోనెసంచులు చోరీపై ఫిర్యాదు

**ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలోని తోట్ల వల్లూరు గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేసుకున్న గోడౌన్ తాళాలు పగలగొట్టి గోనె సంచులు దొంగతనం చేసిన ఘటన చోటుచేసుకుంది. దీనిపై వ్యవసాయ శాఖ సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గోడౌన్ తాళాలు పగలగొట్టి 47 గోనెసంచులను దొంగిలించారు. దీనిపై వ్యవసాయ శాఖ ఏ డి ఏ స్వర్ణలత శనివారం వ్యవసాయ శాఖ అధికారి జి.శివ నాగేశ్వరరావు తో కలిసి సిబ్బందిని విచారించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## పశువులకు టీకాలు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** గాలికుంటు, బసెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మండలంలో ప్రారంభించినట్లు వైద్య అధికారిని వి. సీవీణ తెలిపారు.రాష్ట్ర పశుసంవర్ధక శాఖ వారిచే ఆవులు, గేదెలు, దూడలలో గాలికుంటు వ్యాధి, బసెల్లోసిస్ వ్యాధుల నివారణకు టీకాల నిర్వహణ మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం నుండి ప్రారంభించినట్లు తెలిపారు. 4 నెలల దూడ నుంచి పెయ్య దూడ, దున్న పిల్ల అనే తేడా లేకుండా పాడి గేదెలు, ఆవులు అన్నింటికీ గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకువాలని పాడి రైతులకు తెలిపారు. అలాగే 4-8 వయసు గల పెయ్య దూడలకు బసెల్లోసిస్ వ్యాధి టీకాలు కూడా వేయించుకుంటే మంచిది వివరించారు.

# ఆకతాయిలు వేధిస్తే ఫోన్ చేయండి : సిఐ

**ప్రజాశక్తి-గన్నవరం :** ఆకతాయిలు వేధిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయాలని గన్నవరం సిఐ శివప్రసాద్ అన్నారు. శనివారం గన్నవరం సర్కిల్ కార్యాలయంలో ఓపెన్ పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిఐ మాట్లాడుతూ సమాజంలో వివిధ రకాల మనస్తత్వం కలిగిన మనుషులు ఉంటారని, ఆడపిల్లల పట్ల కొంతమంది యువకులు చెడుగా ప్రవర్తిస్తారని చెప్పారు. అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. చదువుకునే బాలికలు స్కూలుకు వెళ్లి, తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో ఎవరైనా ఆకతాయిల నుంచి సమస్య వస్తే వెంటనే పోలీసుకు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీసులు రంగంలోకి దిగి మీ సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. జాగ్రత్తగా ఉండడం మీకు చాలా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహనపై ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎన్.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి మహిళ ఉమెన్ సేఫ్ యాప్‌ను తమ ఫోన్ లో డౌన్లోడ్ చేసుకోవాలని, తద్వారా మహిళ ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న ఎడల ఈ యాప్ ద్వారా వెంటనే లొకేషన్ తెలుసుకొని వారిని రక్షించవచ్చని తెలిపారు. మహిళలు ఎలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న 112, 1930 నంబర్లకు డయల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న గన్నవరం సిఐ శివప్రసాద్

గుడ్లవల్లేరులో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

## సీనియర్ డెస్క్ జర్నలిస్టు యోగయ్య వర్ధంతి

**ప్రజాశక్తి - విజయవాడ :** సీనియర్ డెస్క్ జర్నలిస్ట్ పి.యోగయ్య నాలుగో వర్ధంతి శనివారం నగరంలోని చంద్రం బిల్డింగ్స్‌లో జరిగింది. విశాలాంధ్ర మాజీ జనరల్ మేనేజర్ వై.చెంచయ్య, విశాలాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ కూన అజయ్ బాబు, విశాలాంధ్ర న్యూస్ ఎడిటర్ మోదుమూడి మురళీకష్ణ, ఐజెయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్‌కే బాబు, కార్టూనిస్టు టి.వెంకట్రావు, సీనియర్ పాత్రికేయులు స్వర్ణలత, వై.అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టుగా యోగయ్య నిబద్ధతను కొనియాడారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

**ప్రజాశక్తి-చల్లపల్లి :** విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని పాఠశాల ప్రిన్సిపాల్ డి. రమేష్ బాబు అన్నారు. సివి రామన్ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని లక్ష్మీపురం శివారు రామానగరంలోని శ్రీ చైతన్య స్కూల్లో జాతీయ వైజ్ఞానిక వేడుకలను శనివారం నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన ఫిజిక్స్,కెమిస్ట్రీ, బయాలజీ కి సంబంధించి ప్రాజెక్ట్స్ చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఁఖ్యంగా మానవ హదయం కదలికలను కళ్ళకు కట్టినట్లు చూపించారు,ఃః, తక్కువ స్థలం లో ఎక్కువ పంట పండించే అవకాశం హైడ్రో ఫోనిక్స్ ద్వారా వీలవుతుందని ప్రదర్శించి చూపించారు. బ్లూటూత్ తో నడిచే రోబో వినూత్న ప్రాజెక్ట్స్ తయారుచేసిన చేసిన విద్యార్థులకు ప్రతి తరగతి లో మొదటి, రెండవ, మూడవ బహుమతులు పంపిణీ చేశారు చేశారు. ఈ కార్యక్రమములో , టెక్నో అకడమిక్ డీన్ రమ్య, సి.బ్యాచ్ ఇన్చార్జి రవి కుమార్, మూడు విభాగాల సైన్స్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**SUIT SUMMONS**
**IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE: PARCHURMandal Parchur, Bapatla District, Andhra Pradesh**
**O.S.No.4/2020**
Between:-
Pavan Cotton Traders, Parchur, Rep.,
by its Proprietor: Kota Srinivasa Rao
...Plaintiff
and
Dautta's Spinning Mills,
Torragudipadu Road, Magallu village,
Nandigama Mandal, Krishna District
and others .........Defendants
**To**
**D6)** Bandaru Sambasiva Rao,
S/o Raghavaiah, R/o House No.7-61A,
Kishi College Road, Rytupet,
Nandigama via, Krishna District- 521185.
Whereas the above plaintiff has instituted a suit against you for recovery of money and you are here by summoned to appear in this court in person or by a pleader duly instructed, and able to answer all material questions relating to the suit on the 10th day of March, 2025 at 10.30 a.m. and file your objections if any.Take notice that, in default of your appearance on the day before mentioned, the suit will be heard and determined in your absence.
**Date of hearing: 10-03-2025**
**(BY ORDER OF THE COURT)**
**RAVI SATYANARAYANA**
**RAVI SRINIVASA RAO**
**CH.SREERAMA,**
**Advocates, Parchur.**
**Parchur**

## పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన

**ప్రజాశక్తి-కోడూరు :** గ్రామంలో జరిగే పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలకు గ్రామ ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోడూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి బండే శేషగిరిరావు కోరారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వ్యాపారస్తులకు గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలు తడి చెత్తను పొడి చెత్తను వేరు చేసే గ్రామపంచాయతీ వారి వాహనాల్లో వేసి సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇళ్ల నుంచి తీసుకువచ్చిన తడి పొడి చెత్తను సంపద సష్టి కేంద్రాల్లో ఉంచి వర్మీ కంపోస్ట్ తయారీకి చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ వెన్నా ప్రసాద్, సచివాలయ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'రవితేజ' స్కూల్ విద్యార్థులకు బహుమతులు

**ప్రజాశక్తి-కోడూరు :** తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మూడో బహుమతి, 10వ బహుమతి వచ్చిందని రవితేజ పాఠశాల ప్రిన్సిపల్ కొరివి అనిల్ కుమార్ తెలిపారు. గత డిసెంబర్లో గోదావరి ఒలంపియాడ్ రాజమండ్రి వారు నిర్వహించిన ప్రతిభా పరీక్షలో కైతేపల్లి మదన్‌పాల్ (పదో తరగతి) కేసన శివభార్గవ్ (పదో తరగతిక్ష్మి) విద్యార్థులు వరుసగా మూడవ స్థానం, 10వ స్థానాన్ని కైవసం చేసుకున్నారని అన్నారు. ఇలా రాష్ట్రస్థాయిలో తతీయ స్థానం పదవ స్థానాన్ని సాధించినందుకు పాఠశాల డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్ విద్యార్థులను అలాగే విద్యార్థులకు శిక్షణను ఇచ్చిన గణితం ఉపాధ్యాయురాలు తమ్ము శకుంతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాల్గొని అభినందించారు.

మాట్లాడుతున్న శ్యాంసుందర్

## పరీక్షల్లో రాసిందే ప్రధానం

**ప్రజాశక్తి - గంపలగూడెం :** ఇప్పటివరకు కష్టపడి చదివింది వేరు, రేపటి పరీక్షల్లో రాసేది ప్రధానమని గంపలగూడెం మండల విద్యాశాఖ అధికారి -1 శ్యాంసుందర్ తెలిపారు. శనివారం మండలంలోని పెనుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ జరిగింది. హెచ్‌ఎం ఎం.కృష్ణఫర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. విద్యాశాఖ అధికారి- 2 పివిడిఎల్ నరసింహారావు మాట్లాడుతూ, మండుతున్న ఎండల నేపథ్యంలో విద్యార్థులు తమ తమ ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని చెప్పారు. అందులో భాగంగా ఆహార నియమాలను వివరించి పరీక్ష సమయంలో ఎలా మెలగాలో మెలకువలను విద్యార్థులకు వివరించారు.

## శ్రీ చైతన్యలో జాతీయ సైన్స్ డే వేడుకలు

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి.కృష్ణ మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ బహుమతి పొందిన కాంతిపుంజం ఆధునిక భారత శాస్త్రవేత్తల పరిశోధన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో వెల్లడించిన వ్యక్తుల్లో సర్ సివి.రామన్ మొదటి వ్యక్తి రామన్ ఎఫెక్ట్ 1928 ఫిబ్రవరి 28న కనుగొన్నందుకు గుర్తింపుగా ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విజిఎం మురళీకృష్ణ, ఆర్‌ఐ టి.వినోద్, డీన్ కె.లక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవిలో జుట్టు సంరక్షణకు నూతన ఉత్పత్తులు

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** వేసవి కాలం జుట్టు సంరక్షణ కోసం పరచుట్ అడ్వాన్స్ అలోవెరా ఆయిల్‌ను మార్కెట్‌లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి కె.ఎస్.రాజేష్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన ఉత్పత్తులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సీజన్లో మీ జుట్టును ఆరోగ్యంగా , హైడ్రేట్ గా ఉంచడానికి, సరైన పదార్థాలతో దానిని పోషించడం చాలా అవసరం. అన్నారు. తేమను లాక్ చేయడానికి, జుట్టును దృఢమైనదిగా చేయడానికి, వేసవి నష్టం నుండి జుట్టును రక్షించడానికి కలబంద, కొబ్బరి ఒక ఖచ్చితమైన చక్కని కలయికతో కూడిన నూతన ఉత్పత్తులు అవసరం అన్నారు. పారాచూట్ అడ్వాన్స్ అలోవెరా ఎన్‌రిచ్ కొబ్బరి నూనె వన్-స్టాప్ పరిష్కారంగా ఉంటుందని తెలిపారు. అలోవెరా, కొబ్బరి మంచితనంతో సమృద్ధిగా ఉన్న ఈ తేలికపాటి, జిగట లేని ఫార్ములా గొప్ప పోషణను అందిస్తుందని తెలిపారు. ఎటువంటి అదనపు తయారీ అవసరం లేకుండా, వేసవిలో మీ జుట్టును 2 రెట్లు సున్నితంగా, మృదువుగా చేస్తుందని తెలిపారు.

## ఘనంగా అమరవీరుల దినోత్సవం

**ప్రజాశక్తి - మైలవరం :** మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని శనివారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. పాత యూనియన్ బ్యాంక్ సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. నాయకులు మంద వెంకటేశ్వరరావు, ఇంకొల్లు జమలయ్య, యోహాను పాల్గొన్నారు.

# ఎడ్ల బండి పూటిలాగుడు ప్రదర్శన ప్రారంభం

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ మండలం దాములూరు కూడలి సంగమేశ్వర స్వామి దేవాలయ కమిటీ తిరునాల సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల బండి పోటీల ప్రదర్శన రెండు రోజులు నుండి ఆసక్తి కరంగా సాగుతున్నాయి. తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల్లోని రైతులు, పశువుల ప్రేమికులు ఈ ప్రదర్శనలో పాల్గొని ఎడ్ల జతల పుటీలాగుడు ప్రదర్శనలు తిలకిస్తూ ఆహ్లాదం పొందుతున్నారు. ఈ ప్రదర్శనలో శుక్రవారం, శనివారం 19 జతలు ఎడ్లు ప్రదర్శనలో ఉన్నాయి. సీనియర్ విభాగంలో మొదటి స్థానంలో కంచల వేదశ్రీలతారెడ్డి పగడంవారి పాలెం బాపట్ల జిల్లా వారి ఎడ్లు జత మొదటి స్థానంలో నిలిచాయి. షేక్ హాజీ మొగులూరు గ్రామం ఎన్టీఆర్ జిల్లా వారి ఎడ్ల జత రెండో స్థానంలో ఉన్నాయి. జూనియర్ విభాగంలో 16 ఎడ్ల జతలు ప్రదర్శనలో ఉన్నట్లు నిర్వాహకుడు నాగిరెడ్డి తెలిపారు. ఈ పూటీలాగుడు పందెం ఇప్పటివరకు ఐదు జతలు ప్రదర్శనలు జరిగాయని, మొదటి స్థానంలో. పగడం వారి పాలెం బాపట్ల జిల్లా, రెండోస్థానంలో అంగిరేకుల మోహన్ వెంకట మణికంఠ ముత్యాయిపాలెం బాపట్ల జిల్లా వారి ఎడ్ల జత రెండో స్థానంలో ఉన్నాయి. ఈ ప్రదర్శనలో పాల్గొంటున్న ప్రతి ఎడ్ల జతవారికి కమిటీ వారు కమిటీ తరపున మెమెంటో అందిస్తూ వారికి కండువతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ గింజపల్లి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ గాదెల వెంకట రామారావు ప్రదర్శనకు చుట్టూ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఉప సర్పంచ్ ఇనుపనూరి జమలయ్య, ఎక్స్ చైర్మన్ వెంకట నరసయ్య, రెండు రాష్ట్రాల రైతులు కమిటీ సభ్యులు పోలీసు సిబ్బంది, కొండచంద్రమోహన్ నేల వెళ్లి సిద్ధు యూత్ దాములూరు, నాగిరెడ్డి కార్యనిర్వాహకులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి : సిపిఎం

వృద్ధులతో మాట్లాడుతున్న సత్యబాబు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు కొండ ప్రాంతంలో పెన్షన్ల పంపిణీ లో తగినంత సిబ్బంది లేనందువలన ప్రతినెల ఉదయం పనులు కోల్పోవాల్సి వస్తుందని కావున సిబ్బంది సంఖ్యను పెంచి సకాలంలో పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని 50వ డివిజన్ కార్పొరేటర్, సిపిఎం పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 175 సచివాలయం పరిధిలో పెన్షన్ దారుల సంఖ్య ఎక్కువగా ఉండటం సిబ్బంది సంఖ్య తక్కువ ఉండటం వలన అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సచివాలయం అధికారులకు తెలిపారు. 10 నెలలు అవుతున్న ప్రభుత్వం ఇంతవరకు కొత్త పెన్షన్లు మంజూరు చేయకుండా కాలయాపన చేయడం తగదని వెంటనే పెండింగ్ లో ఉన్న అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్లు వెంటనే విడుదల చేయాలని గతంలో రద్దు చేయబడిన పెన్షన్లు పునరుద్ధరణ చేయాలని కోరారు. 50 సంవత్సరాలకు బీసీ ఇతర తరగతి పించన్లు పథకం అమలు చేస్తామన్న వాగ్దానం అమలుకు బడ్జెట్లో కేటాయింపులు చేయాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ బి సత్యబాబు విజ్ఞప్తి చేశారు.

# విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

**ప్రజాశక్తి - జి.కొండూరు :** మండలంలోని గంగినేని పాలెంలో బెల్ట్‌షాపులు జోరుగా నడుస్తున్నాయి. జి.కొండూరు నుండి తెలంగాణ వైపు వెళ్లే రహదారి పక్కనే మద్యం విక్రయిస్తున్నారు. మద్యం బ్రాండ్ ఏదైనా ఒక్కో బాటిల్‌పై 40 రూపాయల లాభానికి అమ్మకాలు జరుపుతున్నారు. తాము అధికారంలోకి వస్తే మద్యం ధరలు తగ్గిస్తామని కూటమి పెద్దలు ఎన్నికల్లో ప్రచారం సాగించారు. కానీ గంగినేని గ్రామంలో చుట్టుపక్కల ఎక్కడ మద్యం దుకాణాలు లేకపోవడం వల్ల అక్కడివారు మద్యం సేవించాలంటే జి.కొండూరు గానీ లేదా తెలంగాణ వైపు వెళ్లాలి. ఎటుచేసిన 15 కిలోమీటర్లు పైన ప్రయాణం చేయాలని చేసేదేమీ లేక అక్కడే అధిక ధరలకు కొనుగోలు చేసి సేవిస్తున్నారు. దీన్ని అదునగా చేసుకొని గ్రామంలో కొందరు బెల్ట్ షాపులకు తెర లేపారు. రాత్రి పగలు తేడా లేకుండా విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. బాటిల్ రూ.30 నుంచి 40లు అధికంగా వెచ్చించి కొంటున్న సదరు మందుబాబులు మద్యం ధరలు తగ్గించి ఇలా బెల్టు ద్వారా అధిక ధరలు వసూలు చేయటంతో మందుబాబులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కూడా ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

మద్యం విక్రయిస్తున్న దృశ్యం

## ఇన్విక్ట విద్యార్థికి రూ.2.40 కోట్ల స్కాలర్‌షిప్

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** తమ విద్యార్థికి కంప్యూటర్ సైన్స్ నాలుగు సంవత్సరాల బాచిలర్స్‌లో రూ.2.40 కోట్ల ఉపకారవేతనం లభించినట్లు ఇన్విక్ట మేనేజింగ్ డైరెక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి తెలిపారు. గాయత్రినగర్‌లోని ఇన్విక్ట పీవీఆర్ టవర్స్‌లో ఉన్న ఇన్విక్ట కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వివేకానంద మూర్తి మాట్లాడుతూ, తమ విద్యార్థి ఆదిత్య మిరియాల అమెరికాలో టాప్ 10 యూనివర్సిటీల్లో ఒకటైన మిల్వాకీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ యూనివర్సిటీలో ప్రవేశం, ఉపకారవేతనం సాధించాడని తెలిపారు. ఆదిత్య మిరియాల ఇన్విక్ట ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలు కష్టపడి శాట్ అండ్ ఐఈఎల్‌టిఎస్ ప్రవేశ పరీక్షల్లో భాగంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 98 శాతం మార్కులు సాధించి ప్రతిభ కనబరిచాడన్నారు. ఆదిత్యకు మొత్తం ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఖర్చులు, మెస్ ఖర్చులు ఉచితం అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆదిత్య మాట్లాడుతూ, తన తల్లిదండ్రుల ప్రోత్సాహం, వివేకానంద మూర్తి ఇన్విక్ట శిక్షణ తనకు ఎంతగానో తోడ్పడ్డాయని పేర్కొంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్యకు ప్రస్తుతం చదువుతున్న శారద జూనియర్ కాలేజీ డైరెక్టర్ శారద దేవి అభినందనలు తెలిపారు. ఆదిత్యతో పాటు మరో 15 మంది ఇన్విక్ట విద్యార్థులకు కోటి రూపాయలుపైగా ఉపకారవేతనం లభించిందని వెల్లడించారు. విలేకరుల సమావేశంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ఆదిత్యను ఇన్విక్ట సంస్థ ఎండీ వివేకానంద మూర్తి, డైరెక్టర్లు కె.ఎస్.కష్ణ మోహన్, సౌమ్యదీప్ చక్రవర్తి తదితరులు పాల్గొని శాలువా కప్పి సత్కరించారు.

## ఫెన్సింగ్ పోటీలు ప్రారంభం

**ప్రజాశక్తి - నందిగామ :** జుజ్జూరు రోడ్డులో శనివారం 11వ ఆంధ్రప్రదేశ్ ఇంటర్ డిస్ట్రిక్ (యు-14) బాలురు బాలికల ఛాంపియన్‌షిప్‌ను ఏకత్వ యాజమాన్యం, కూటమి నేతలు, ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడుతో కలిసి ఏపి ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ పౌరాణిక కాలం నుంచే ప్రసిద్ధిగాంచిన క్రీడ ఈ ఫెన్సింగ్ (కత్తి సాము) విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమన్నారు. విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదకరమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఏకత్వ యాజమాన్యానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రవి నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. రవి నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహించాలని దానికి అనువైన సౌకర్యాలను వాతావరణాన్ని కల్పించే దిశగా సహకరించాలని కోరారు.

## టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు

**ప్రజాశక్తి - తిరువూరు :** తిరువూరు మండలంలోని గానుగపాడు జడ్పీ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు సందడిగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి.ఆదిలక్ష్మి, జనవిజ్ఞానవేదిక జిల్లా కార్యదర్శి ఎం.రాంప్రదీప్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ గ్రేడ్ పాయింట్ సాధించడానికి అవసరమైన మెళకువలను వివరించారు. హుషారైన ఆట పాటలు కేరింతలతో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిరాం, రాజేంద్రప్రసాద్, రామారావు, సుదర్శన్, సాంబశి వరావు, వెంకటేశ్వర్లు, రాము, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవం

**ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని డిపిఆర్టియు రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను అధ్యక్షతన సి.వి.రామన్ పరిశోధన మీద సెమినార్ జరిగింది. ఈ సెమినార్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జాతీయ, రాష్ట్ర సైన్సు ఉపాధ్యాయులు హాజరయ్యి సివి రామన్ రీసెర్చ్ మీద, సైన్స్ గొప్పతనం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి బాలికోన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయినీలు అయిన జె.రమాదేవి, బి.ప్రవీణ, ఫిజిక్స్ పిజిటి ఎస్.నాగరత్నకుమారిలకు సన్మానం చేశారు. శాలువతో పాటు సర్టిఫికెట్, జ్ఞాపికలను అందజేశారు. సైన్సు ఉపాధ్యాయులు మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ యొక్క ఉపయోగాలు, సైన్స్ యొక్క విశిష్టత గురించి తెలిపారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలైన తోటి ఉపాధ్యాయులకు కొండపల్లి బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## రంజాన్ ప్రారంభ శుభాకాంక్షలు : వక్ఫ్‌బోర్డు చైర్మన్

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** పవిత్ర రంజాన్ నెల ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరులకు జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ గౌస్ మొహిద్దీన్ శనివారం శుభాకాంక్షలు తెలిపారు. కఠోర ఉపవాస దీక్షలతో సాగే ఈ పవిత్ర రంజాన్ మాసంలో సమాజంలో శాంతి, సామరస్యం, సౌభ్రాతత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మైనారిటీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా పెద్దఎత్తున జరిగిన మేలును మైనారిటీలు మరచి పోలేదని గుర్తు చేశారు.

# క్షయవ్యాధి పట్ల అప్రమత్తత అవసరం

మచిలీపట్నంలో మాట్లాడుతున్న విజయగౌరి

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా క్షయ నివారణ శాఖ సూపెర్వైజర్ ఏ. విజయ గౌరీ సూచించారు. క్షయ వ్యాధిపై విస్తృత అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం మచిలీపట్టణంలో హైనీ ఉన్నత పాఠశాలలో క్షయవ్యాధిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ. విజయ గౌరీ మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ వ్యాధి ఒకరినుండి మరొకరికి గాలి ద్వారా వేగంగా వ్యాపిస్తుందన్నారు. క్షయ వ్యాధి వస్తే రెండు వారల నుండి ఆ వ్యక్తికి దగ్గు, జ్వరంతో పాటు దగ్గినప్పుడు కళ్లలో రక్తపు చారలు కనపడటం మరియు ఆకలి మంద గించటం బరువు తగ్గిపోవటం వంటి కొన్ని లక్షణాలు ఉండవచ్చన్నారు. క్షయ వ్యాధి లక్షణాలులో ఏఒక్కటి ఉన్న కళ్లె పరీక్షా చేయిచుకోవాలన్నారు. మచిలీపట్టణంలో ఉన్న సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉచితంగా పరీక్షలు చేయబడతాయని, క్షయ నిర్ధారణ ఐన తరువాత ఆరు నెలలపాటు ఉచితంగా మందులు మరియు చికిత్సా కాలమందు పోషకాహారం నిమిత్తం నెలకు వెయ్యి రూపాయలు ప్రభుత్వం వారి బ్యాంకు అకౌంట్ నందు జమ చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి హైనీ ఉన్నత పాఠశాల హెచ్. ఎమ్. రాహుల్ , టి.బి. హెచ్.వి కే.వి.వి.ప్రసాద్ బాబు, ఏ.ఎస్.ఎం, ఆశాలు పాల్గొన్నారు.

ఉంగుటూరు మండలంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

**ప్రజాశక్తి-ఉంగుటూరు :** మండలంలోని ఆత్కూరు రీచ్ ఓకేషనల్ కళాశాలలో శనివారం టిబి వ్యాది నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా ప్రోగ్రాం కో డైరెక్టర్ చిన్ని కృష్ణ మాట్లాడుతూ క్షయ వ్యాదిని సకాలంలో గుర్తించగలిగితే స్వల్పకాల చికిత్స ద్వారా క్షయ వ్యాధి ని పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో గన్నవరం టిబి యూనిట్ సిబ్బంది రఘు, సాంబశివరావు ఏఎన్ఎం మాలతి,సరళ, ఓకేషనల్ సిబ్బంది విద్యార్థులు ఫాల్గొన్నారు.

## 5న ఎఎన్ఆర్ కళాశాలలో మెగా జాబ్‌మేళా

**ప్రజాశక్తి - గుడివాడ :** ఈ నెల 5వ తేదీన స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో దీవిస్ లాబొరేటరీస్, హైదరాబాద్ మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.ఎస్.సి., ఇంటర్, ఐటిఐ వాళ్ళకి ట్రైనీ హెల్పెర్ గా, బిఎస్సి కెమిస్ట్రీ, "బి" ఫార్మసీ, బి.టెక్. కెమికల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్ వారికి ట్రైనీ సూపర్ వైజర్ గా, ఎం.ఎస్.సి. ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎం.ఎస్.సి. ఏనలిటికల్ కెమిస్ట్రీ, ఎం.ఎస్.సి. మైక్రోబయాలజీ, ఎం.ఫార్మసీ ఫార్మా స్యూటికల్ కెమిస్ట్రీ, ఎం.ఫార్మసీ ఎనాలిసిస్/క్యూఎ/ఆర్.ఎ. వారికి గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌గా ఉద్యోగావకాశాలు వున్నాయని తెలిపారు. పైన చెప్పబడిన కోర్సుల్లో ఉత్తీర్ణులైనవారు, ఆఖరి సెమిస్టర్‌లో సబ్జక్ట్స్ పాస్ కాని వారు సైతం ఈ జాబ్ మేళాకు అర్హులని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు యొక్క వయస్సు 21 నుంచి 25 సంవత్సరాలు లోపు ఉండాలన్నారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే విద్యార్థులు, నిరుద్యోగ యువత ఫార్మల్ డ్రెస్, బయోడేటా, ఆధార్ కార్డు ఒరిజినల్, ఫోటోస్టాట్ కాపీ, అర్హత కలిగిన అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్స్, ఫోటోస్టాట్ కాపీలను, 2 పాస్ పోర్ట్ సైజు ఫొటోస్ తీసుకొనిరావాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగి ంచుకోవాలని ప్రిన్సిపాల్ డా.పి.జె.ఎస్ కుమార్ తెలిపారు.

## మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేత

**ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ (గన్నవరం) :** బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జరుగు తున్న సేవా కార్యక్రమాలు కృష్ణాజిల్లాకే ఆదర్శమని లయన్స్ జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి పేర్కొన్నారు. శనివారం రంగన్నగూడెం గ్రామంలో తన అధికార పర్యటనలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్రామ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 8వ తరగతిలో మెరిట్ విద్యార్థులైన మండపాటి పూర్ణజ్యోతి, దారం కమిలినిలకు ఆళ్ళ సావిత్రమ్మ మెమోరియల్ మెరిట్ స్కాలర్ షిప్ క్రింద ఒక్కో విద్యార్థికి రు.10,000 లు నగదు రూపేణా లయన్స్ గవర్నర్ గద్దె శేషగిరి చేతులమీదుగా అందజేశారు. గ్రామానికి చెందిన ఎన్.ఆర్.ఐ ఆళ్ళ సౌమ్య సౌజన్యంతో 100 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలు అందజేశారు. గ్రామ ప్రముఖులు, లయన్స్ జిల్లా అదనపు కేబినెట్ కార్యదర్శి ఆళ్ళ వెంకట గోపాలకష్ణారావు, జిల్లా గవర్నర్ గద్దె శేషగిరి, జిల్లా క్యాబినెట్ కార్యదర్శి ముత్యాల రామారావు, లయన్స్ గాట్ వైస్ చైర్మన్ చెన్నారెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు మొక్కలను నాటారు. గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఎకెటిపిఎంలో సైన్స్ ఫెయిర్ విద్యార్థులకు బహుమతులు

**ప్రజాశక్తి - విజయవాడ :** సత్యనారాయణపురంలోని ఏకేటిపిఎం ఉన్నత పాఠశాలలో హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఎగ్జిబిషన్లో (సైన్స్ ఫెయిర్) దాదాపు 64 రకాల ఈవెంట్లను విద్యార్థులు ప్రదర్శించారు. ముందుగా ప్రధానోపాధ్యాయులు సంగిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికితీయడానికి ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. హ్యాపీ లైఫ్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ మామిడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండే పిల్లల మనసుల్లో కొత్త ఆలోచనలు రేకెత్తించడానికి, శాస్త్ర విజ్ఞానం పట్ల మక్కువ చూపటానికి ఈ సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ ఏడాది ఉద్యోగోన్నతి పొందిన టీచర్లు రమాశ్రీ, శివ నిర్మల ఆర్థిక సహకారంతో విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించారు. సైన్సు ఉపాధ్యాయులు శివ, ప్రభాకర్, రాధిక, భారత లక్ష్మి, అశ్విని, కష్ణప్రియ, పద్మలత, ముని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కిరణ్‌పాల్ సేవలు ప్రశంసనీయం

**ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** సేవాభావం మన దైనందిన జీవితంలో ఒక ముఖ్యమైన అలవాటుగా మార్చుకోవాలని కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ అన్నారు.చదువుకునే పేద విద్యార్థులకు, వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న పలువురు నిరుపేదలకు మంత్రి కొల్లు రవీంద్ర సూచనల మేరకు బెరక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ 7,09,212 రూపాయల చెక్‌లను 27 మంది నిరుపేదలకు శనివారం టిడిపి నియోజక వర్గ కార్యాలయంలో అందించారు. కుల మతాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న నిరుపేదలకు తెలిసిన వెంటనే తన వంతు సహాయం అందిస్తున్న బెరక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ సేవలు ఆదర్శనీయం అన్నారు. సేవా భావం అనేది మనుషులలో సహజమైన మంచి లక్షణం అని ఇది ఒక వ్యక్తి మనసులో ఇతరుల కోసం సేవ చేయాలని కలిగే ఇష్టాన్ని సూచిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ కష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్, మాజీ కౌన్సిలర్, లోగిశెట్టి వెంకటస్వామి, డేవిడ్ రాజు, తుమ్మల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుధారాణి

## మామిడిలో సస్యరక్షణపై అవగాహన

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అవనిగడ్డ ఒకటవ సచివాలయం లో మామిడి పంటలో చీడపీడల యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శనివారం కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ సుధారాణి, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోగల ఘంట సాల శాస్త్రవేత్తలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు పలు సూచనలు చేస్తూ ప్రస్తుతం మామిడి పూత దశలో ఉందని, తేనె మంచు పురుగులు తామర పురుగులు పిండి పురుగులు ఆశించి నష్టపరుస్తున్నాయని తెలిపారు. తేనె మంచు పురుగుల నివారణకు ఇమిడా క్లో ప్రి డ్ 0.3 మిల్లి గ్రాములు లేదా తయో తాక్సం 0.3 గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేసుకోవాలని సుధారాణి వివరించారు. పండు ఈగ ఉనికి ఉత్పత్తి తెలుసుకోవడానికి మెథైల్ యూజినాల్ ఎర్రబుట్టలను ఎకరానికి ఐదు చొప్పున పెట్టుకోవాలని సూచించారు. అనంతరం మామిడి తోటలో క్షేత్ర ప్రదర్శన చేసి ప్రస్తుత కాలంలో తీసుకోవలసిన యాజమాన్య చర్యలు గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాస్త్రవేత్త మంజు వాడిని సస్యరక్షణ శాస్త్రవేత్త రేవతి గ్రామ వ్యవసాయ సహాయకురాలు తనూజ పాల్గొన్నారు.

## 'ఠాగూర్' గ్రంథాలయానికి బుక్ ర్యాక్‌ల బహూకరణ

**ప్రజాశక్తి - విజయవాడ :** ఎంజి రోడ్ గవర్నర్ పేటలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయానికి విజయవాడకు చెందిన ఐడిబిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ సి. హెచ్. ఉమా మనోహర్, మేనేజర్ జె.సురేష్ రూ.6 వేల విలువైన రెండు ఐరన్ ర్యాక్‌లను బహూకరించారు. ఈ కార్యక్రమంలో దాతలతోపాటు గ్రంథాలయ అధికారిణి కే.రమాదేవి పాల్గొన్నారు.

## మందపాక ఛానల్ పనుల పరిశీలన

**ప్రజాశక్తి-కోడూరు :** మండలంలోని మందపాకల మెయిన్ ఛానల్, ఒకటవ, ఐదవ ఛానల్ కింద జరుగుతున్న ఎర్త్ వర్క్ పనులను కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు బండే శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా పనుల గురించి పలు సూచనలు చేశారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ బడ్జెట్‌లో వ్యవసాయానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బండే శ్రీనివాసరావు, అప్పికట్ల రవీంద్రబాబు, డిఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈ రవికుమార్, బావిశెట్టి సురేష్ ,మహమ్మద్ ఇమ్రాన్, లస్కర్ పాల్గొన్నారు.

## బాల్యవివాహాలపై అవగాహన

**ప్రజాశక్తి-జి.కొండూరు :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారం రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని చెవుటూరు గ్రామంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం లో జిల్లా పరిషత్తు స్కూలు నుండి కిశోరా బాలికలు గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు బాల్యవివాహలపై బాలికల తల్లిదండ్రులుకు అవగాహనా కల్పించారు. బాలికలకు విద్యావసరాన్ని తెలియజేప్పారు. వారం రోజులపాటు కార్యక్రమాలు కొనసాగుతాయాన్నారు.ఈ ర్యాలీని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఐ.అన్నమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె ఎన్ జే లక్ష్మి , అంగన్వాడీ టీచర్లు వి కపావరం ఎన్ వరలక్ష్మి ఎస్ మరియమ్మ కే మల్లేశ్వరమ్మ పాల్గొన్నారు.

రేషన్ పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీ శ

## రేషన్ షాపులో కలెక్టర్ తనిఖీ

**ప్రజాశక్తి - జి.కొండూరు :** మండలంలోని గడ్డమడుగు గ్రామంలో మూడవ నెంబర్ రేషన్ షాప్‌ను జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ ఆకస్మిక తనిఖీలు చేశారు. రేషన్ షాపుతో పాటు ఎండియు వాహనాన్ని కూడా తనిఖీ చేశారు. వాహనంలో ప్రజా పంపిణీ చేసే పిడిఎస్ రైస్‌స్టాకు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ రీ సర్వే కార్యక్రమానికి వచ్చిన ఆయన ఆకస్మికంగా రేషన్ షాపులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఎటువంటి అక్రమ నిల్వలు లేవని గుర్తించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :** మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీ పాల్గొన్నారు. మార్చి 1 నుండి మార్చి 8 వరకు జరిగే మహిళా వారోత్సవాలను గ్రామంలో గల ఎంపిపి స్కూల్లో సైకిల్ ర్యాలీతో ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఉమెన్స్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ లక్ష్మి భార్గవి, ఎసిడిపిఒ నాగమణి, జగ్గయ్యపేట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాణావతు సూర్య కుమారి, అంగన్వాడీ టీచర్లు, స్కూల్ ప్రధానోపాధ్యాయులు మంగతాయారు, ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులు భూక్య గీత, పంచాయతీ కార్యదర్శి జి.సైదా నాయక్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం

**ప్రజాశక్తి - మైలవరం :** మైలవరానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు దద్దనాల గోపాలరావు శనివారం మతి చెందారు. సమాచారం తెలుసుకున్న మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ మృతదేహాన్ని సందర్శించి నివాళ లర్పించారు. బాధిత కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రూ.5 వేలను మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి : మున్సిపల్ చైర్మన్

**ప్రజాశక్తి - నందిగామ :** కీసర పంపింగ్ స్కీము నందిగామ ట్యాంకులను నందిగామ మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి శనివారం సందర్శించారు. పంపింగ్ స్కీం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రెండు మోటార్లకు సంబంధించిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రస్తుతం ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను త్వరితిగతిన పరిష్కరించాలని కోరారు. రానున్న వేసవికాలంలో మంచినీటికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ కమిషనర్ జె.ఫణి శ్రీనివాస్, కాసర్ల లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే భారీగా జరిమానాలు

**ప్రజాశక్తి - వత్సవాయి, జగ్గయ్యపేట : కంచికచర్ల**

మోటారు వాహనాల చట్టం అమల్లో ఉన్నప్పటికీ అందులో నిబంధనల్ని పాటించకుండా యథేచ్ఛగా రహదారులపై వాహనాలు నడుపుతున్న వారిపై కొరడా ఝుళిపించేందుకు జిల్లాస్థాయి అధికారులు ఆదేశించినట్లు ఎస్ఐ ఉమామహేశ్వరరావు, జగ్గయ్యపేట ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు, కంచికచర్ల ఎస్సై బోనగిరి రాజు, నందిగామ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను చూపిస్తున్నారు. దీంతో రేపటి నుంచి ఏపీలో వాహనాలు నడిపేవారు ఆర్సీ, లైసెన్స్, ఇన్సూరెన్స్ సహా అన్ని పత్రాలు, హెల్మెట్ తీసుకుని వెళ్లాల్సిందే అన్నారు. రాష్ట్రంలో రహదారులపై వాహనాలు నడిపే ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, కార్లు, లారీలు, ఇతర వాహనాలు నడిపే డ్రైవర్లపై మోటారు వాహన చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరించేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. ఇప్పటివరకూ నిబంధనలపై అవగాహన కల్పించామని, రేపటి నుంచి భారీ జరిమానాలు తప్పవని పోలీసులు ప్రకటించారు. ఏ నిబంధన ఉల్లంఘిస్తే ఎంత జరిమానా విధిస్తారో కూడా వివరాలు వెల్లడించారు. దీని ప్రకారం హెల్మెట్ లేకుండా బైక్ నడిపితే వారితో పాటు వెనుక సీట్లో కూర్చొన్న వారికి సైతం వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధిస్తారు. ఇన్సూరెన్స్ లేకుండా వాహనం నడిపితే మొదటిసారి 2 వేలు, రెండోసారి 4 వేలు జరిమానా విధిస్తారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5 వేలు జరిమానా కట్టాల్సి ఉంటుంది. పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోతే 1,500 జరిమానా ఉంటుంది. వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడితే తొలిసారి 1,500, రెండోసారి 10 వేలు జరిమానా విధిస్తారు. ఆటోవాలాలు యూనిఫాం లేకుండా వాహనం నడిపితే తొలిసారి 150, రెండోసారి 300 జరిమానా విధిస్తారు. వాహనాలు రిజిస్ట్రేషన్ లేకుండా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా, రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేయించుకోకుండా నడిపితే తొలిసారి 2 వేలు, రెండోసారి 5 వేలు జరిమానా విధిస్తారు. అతి వేగంగా వాహనం నడిపితే వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తారు. బైక్‌పై ట్రిపుల్ రైడింగ్ చేస్తే వెయ్యి రూపాయలు జరిమానా ఉంటుంది. వాహనాల రేసింగ్, వేగం పెంచే ప్రయత్నాలు చేస్తే తొలిసారి 5 వేలు, రెండోసారి 10వేలు జరిమానా విధిస్తామని పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

# భారీ వాహనాలకు అనుమతి లేదు

**ప్రజాశక్తి - ఎ.కొండూరు :** జిల్లా అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా ఎ.కొండూరు మండలం కృష్ణారావు పాలెం జాతీయ రహదారి నుండి భవానీపురం (బుద్దవరం) గ్రామానికి భారీ వాహనాలు వెళ్లేందుకు అటవీ గెజిట్ నుండి అనుమతులు లేవని, మూడు గజాల రహదారి మాత్రమే ఉందని ఎ.కొండూరు మండల ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విద్యాసాగర్ తెలిపారు. రిజర్వ్ ఫారెస్ట్‌లో మూడు గజాలు ఉన్న రహదారిని భారీ రోడ్డుగా మార్చారని, ఈ రోడ్డులో భారీ వాహనాలను నడపటానికి అటవీ శాఖ నుండి ఎటువంటి అనుమతుల్లేవని, అటవీ గెజిట్ ప్రకారం ఇచ్చిన మూడు గజాల రహదారిని ఉంచి మిగతా భాగాన్ని పొక్లెన్‌తో ట్రెంచ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో అటవీ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు రోడ్డుపై భారీ వాహనాలు వెళ్లటానికి వీలు లేకుండా నిలుపుదల చేసినట్లు తెలిపారు. అలానే ఈ రహదారిలో భారీ వాహనాలు ఇకమీదట నడపటం అటవీ చట్ట ప్రకారం నేరమని ఈ రహదారిపై ఎటువంటి భారీ వాహనాలు వెళ్లకుండా హెచ్చరిక బోర్డును కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ రహదారిపై భారీ వాహనాలు నడిపితే అటవీ చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని మండల సెక్షన్ ఆఫీసర్ విద్యాసాగర్ హెచ్చరించారు.

కృష్ణారావుపాలెం వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక బ్యానర్

# చెత్త సేకరణ పై ప్రత్యేక డ్రైవ్

**ప్రజాశక్తి - చందర్లపాడు :**

చందర్లపాడు మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శని, ఆదివారాల్లో చెత్త ఏరివేతపై ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని కార్యదర్శి యం.సాయిరామ్ తెలిపారు. గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రం పనిచేస్తుందని ఆ చెత్తను అక్కడికి చేరవేసే విధంగా ఏర్పాట్లు చేశామని ఇంటింటికి తిరిగి అవగాహన పెంచేలా తడి పొడి చెత్తను తీసుకెళ్లి సంపద కేంద్రంలో వేస్తామని అక్కడ సేంద్రీయ ఎరువు తయారవుతుంది. దానిపై అవగాహన కల్పిస్తున్నామని, ఎంపిడిఒ ఎస్.వి.నాంచారయ్య ఇఒపిఆర్‌డి పి.యేసుబాబు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ డ్రైవ్‌లో ప్రతి శని, ఆదివారాల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామని అన్నారు. గ్రామ ప్రజలందరు చెత్తను రోడ్ల పక్కన కాలువలో వేయకుండా ఇంటి వద్దనే తడి పొడి చెత్తగా వేరు చేసుకుని పంచాయతీ నుండి వచ్చే క్లాప్ మిత్రలకు ఇవ్వాలని తెలిపారు. తద్వారా మన వీధి శుభ్రంగా వుంటుందని, తద్వారా మన గ్రామం కూడా శుభ్రంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు క్లాప్ మిత్రాలు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొన్న సిబ్బంది

## నేడు జర్నలిస్టులకు ఉచిత వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి - భవానీ పురం :**

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని భవానీపురంలో ఉన్న భవానీహాస్పిటల్ ఆధ్వర్యంలో మార్చి 2న ఆదివారం జర్నలిస్ట్ మిత్రులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నామని మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్ వెనిగళ్ల చంద్ర శేఖర్, చీఫ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దిలీప్ కుమార్ ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. భవానీపురంలో గల శ్రీ భవానీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు ఈ కింద తెలిపిన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు శ్రీభవాని మల్టీస్పెషాలిటీ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెనిగళ్ళ చంద్రశేఖర్, చీఫ్ ఆడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దిలీప్ తెలిపారు. ఈ అవకాశాన్ని అవసరమైన ప్రతి జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు.

## విద్యార్థికి సహాయం

**ప్రజాశక్తి - జగ్గయ్యపేట :**

శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సేవా సమితి సభ్యుల వితరణతో పట్టణంలోని తొర్రగుంటపాలేనికి చెందిన కాపు పేద కుటుంబ విద్యార్థి అనుమాల శ్యామ తండ్రి పేరు కృష్ణమరాజు (లేటు) వారు చదువుకోడానికి ఆసక్తిగా ఉండి చదివించడానికి సహాయం చేయమని కాపు సంఘం అయిన శ్రీకృష్ణదేవరాయ సేవా సమితిని కోరారు. దీనితో రెండు సంవత్సరాలుగా ఆ పాపకు స్కాలర్షిప్‌ని సేవాసమితి సభ్యులు అందించారు. గతంలో ఈ విద్యార్థిని సోదరి అయిన అనుమాల అర్చనకు ఇంటర్మీడియట్ చదువుకోడానికి రెండు సంవత్సరాలకు గానూ స్కాలర్షిప్ ఇచ్చారు. మొత్తంగా ఇద్దరు విద్యార్థులకు కలిపి సేవా సమితి తరపున సుమారు రూ.50 వేల వరకు ఫీజు చెల్లించారు. దీనిలో భాగంగా జెఆర్‌సి విద్యాసంస్థలు వారు తమ కమిటీ సభ్యుల వినతి మేరకు కొంత ఫీజులు రాయితీ ఇచ్చారు. శనివారం శ్యామకు హాల్ టికెట్‌ను సమితి సభ్యుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పసుపులేటి సత్య శ్రీనివాసరావు, చిట్టిపోతుల సత్యనారాయణ, కామిశెట్టి అమర్నాథ్, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# డివిఆర్ కళాశాలలో పరీక్ష సౌకర్యాల కోసం నిరసన

**ప్రజాశక్తి - నందిగామ :** నందిగామ తేజ డివిఆర్ కళాశాలలో సౌకర్యాలు లేకపోవడంతో ఇంటర్ పరీక్షలు రాయటానికి వచ్చిన విద్యార్థులు నానా తంటాలు పడుతున్నారు. నిలబడే చోటు లేక రోడ్డుపైనే విద్యార్థులు పడిగాపులు కాశారు. ఎస్ ఎఫ్ ఐ నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ శనివారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తేజ డివిఆర్ కళాశాల యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విద్యార్థి సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నందిగామలో మార్చి 1న ప్రారంభమైన ఇంటర్ పరీక్షలకు నందిగామలో తేజ డివిఆర్, మరియనివాస్, చైతన్య, సరస్వతి, సిద్ధార్ధ సహకార జూనియర్ కళాశాల, కెవిఆర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే అన్ని కళాశాలలో ముందుగా వచ్చిన విద్యార్థులకు సౌకర్యాలు నిలబడటానికి కూర్చోవడానికి తగిన పరిస్థితులున్నాయి. కానీ తేజ డివిఆర్ కళాశాల మాత్రం రోడ్డుపైన ఉండడం యాజమాన్యం గేటు మూసివేసి ముందుగా వచ్చిన విద్యార్థులను కనీసం నిలబడే చోటు లేకుండా నడిరోడ్డు పైన ఎండలో నిలబెట్టారు. కనీసం నిలబడటానికి ఒక్క చెట్టు కూడా లేదు. వేయని పరిస్థితి నెలకొంది. ఒక్క చెట్టు లేదు. మరోపక్క విపరీతమైన ట్రాఫిక్‌లో విద్యార్థులు నానా తంటాలు పడుతున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ కనీస సౌకర్యాలు లేని కళాశాలకు పరీక్షా కేంద్రాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేయవద్దని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దని తీవ్ర స్వరంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పరీక్ష విభాగం అధికారులు, పోలీసు వారు తక్షణమే స్పందించి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయని కళాశాలపై చర్యలు తీసుకొని మున్ముందు ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరారు. కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ శనివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కళాశాల వద్ద సౌకర్యాలు లేకపోవడంతో బయటే వేచి ఉన్న తల్లిదండ్రులు

# అపరాలకు మద్దతు ధరేదీ..?

**• ప్రైవేటు వ్యాపారులదే రాజ్యం • తీవ్రంగా నష్టపోతున్న రైతులు**

**ప్రజాశక్తి - నందివాడ :** మద్దతు ధర లేక మినుము, పెసర రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కాకుండా ప్రైవేటు వ్యాపారులు తక్కువకు కొనడం వల్ల రైతులు తీవ్ర నష్టపోతున్నారు. నందివాడ మండలంలో సుమారు 3700 ఎకరాల్లో మినుము, పెసరను రైతులు సాగు చేశారు. వీరికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ప్రభుత్వం అధికారులు కొనుకోలు జరిగేటట్లు చర్యలు తీసుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం మినుములు క్వింటాకు రూ.7,400, పెసలు రూ. 8,682 మద్దతు ధర ప్రకటించింది. అయితే ప్రయివేట్ మార్కెట్ వ్యాపారులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకన్నా తక్కువకు మినుములు క్వింటాలు రూ.6500కు, పెసలు రూ. 7000లకి రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారు. ప్రయివేటు వ్యాపారులు ప్రభుత్వ మద్దతు ధర కన్నా వెయ్యి, 1500 రూపాయలకు తక్కువకు కొనుగోలు చేస్తుండడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కనీసం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చ,ఏయకపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇప్పటికే తుఫాన్ వల్ల చాలా వరకు నష్టపోగా ఇప్పుడ ఎమద్దతు ధర రాక నష్ట పోతున్నారు. గతంలో మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేవారు. ఇప్పుడు ప్రైవేటు వ్యాపారులు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారు. ఈ విధానం వల్ల రైతులు నష్టపోతున్నందున ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకుని అపరాల రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**కూలీలు, పురుగుమందులు ఖర్చు పెరిగింది :**
**తమ్మినేని సింహాద్రి,పెసర రైతు లక్ష్మీనరసింహాపురం**

గత ఏడాది కంటే ఈ ఏడాది పంటకు అధికంగా కూలీలు పురుగుమందులు ఖర్చులు పెరిగాయి. కనీసం క్వింటాకు అదనంగా 500 రూపాయలు ఇచ్చి మిర్చి రైతులు లాగా కౌలు రైతులను ఆదుకోవాలి.

**నష్ట పరిహారం అందలేదు :**
**బిర్లంగి శివ, మినుము రైతు లక్ష్మీనరసింహాపురం**

ఈ ఏడాదిలో వచ్చిన వరదలు కారణంగా మొదటి పంట పూర్తిగా నీట మునగడం వలన తీవ్రంగా నష్టపోయాం ప్రభుత్వం నుండి అందవలసిన నష్టపరిహారం రైతులకు పూర్తిస్థాయిలో అందలేదు. అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలి.

## పింఛన్లు పంపిణీ

**ప్రజాశక్తి - నాగాయలంక :** అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, డిఆర్‌డిఏ వెలుగు పిడి పి సాయిబాబు నాగాయ లంక గ్రామపంచాయతీ పరిధిలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. నాగాయలంక పంచాయతీ కార్యదర్శి జె.హెచ్‌వి పవన్ కుమార్, నాగాయలంక-1 సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ముక్కొల్లు సోమయ్య పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనలు ప్రారంభం

**ప్రజాశక్తి-గన్నవరం :** రంజాన్ మాసపు నెలవంక దర్శనం ఇవ్వడంతో శనివారం ముస్తాబాద్ మసీదులలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని జామియా మసీదును విద్యుత్ దీపాలతో అలంకరించారు. రెండవ తేదీ నుండి ఉపవాసాలు ప్రారంభమవుతాయని మస్జిద్ ఇమామ్ హఫీజ్ హసీన్ ఇక్బాల్ తెలిపారు. నెలరోజుల పాటు ఉపవాసం ఉండే భక్తుల కోసం, ఉపవాస దీక్ష విరమణ కోసం ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని జామియా మస్జిద్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# విమానాశ్రయ నిర్వాసితులకు నిధులు

**ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం ఎయిర్ పోర్ట్ విస్తరణకు భూమిలిచ్చిన రైతులకు, నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం రూ. 29.99 కోట్లు కేటాయిస్తూ బడ్జెట్లో ప్రకటించింది. సమస్యల పరిష్కారాం కోసం రైతులు, నిర్వాసితుల పక్షాన వామపక్షాలు పోరాటం చేసిన విషయం అందరికీ తెలిసిందే. పేదలకు స్థలాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసింది. ఇళ్ల నిర్మాణానికి 9 లక్షలు ఇవ్వాలని పేదలు డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం తొమ్మిది లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసి ఇస్తామని ప్రకటించింది. గన్నవరం విమానాశ్రయ విస్తరణకు కేసరపల్లి అజ్జంపూడి, బుద్ధవరం, అల్లాపురం, చిన్న అవుటపల్లి గ్రామాల నుండి 2015 లో 850 ఎకరాలు తీసుకుంది. దీనికి ప్రతి ఫలముగా అమరావతి రాజధానిలో ఒక ఎకరమునకు 1450 చదరపు గజాలు ఇచ్చారని అనగా 1000 చదరపు గజాలు రెసిడెన్షియల్ 450 చదరపు గజాలు కమర్షియల్ ప్లాట్లు లాటరీ ద్వారా కేటాయించారు. ఇంకను కొంతమందికి లాటరీ కూడా తీయలేదనీ ప్లాట్లు కూడా రిజిష్టరు చేయలేదన్నారు. మిగతా వారికి కూడా లాటరీ తీసి ప్లాట్లు రిజిష్టరు చేసి ప్లాట్లు అభివద్ధి చేసి వాటికి మౌళిక సదుపాయములు కల్పించి రైతులకు ఇవ్వాల్సి ఉంది. అదేవిధంగా 2015 సెప్టెంబర్1 నుండి రావలసిన వార్షిక కౌలు పైకము 2024 సెప్టెంబర్ 1 వరకు 10 సంవత్సరాలు పూర్తిగా చెల్లించాలి. ఈ కౌలు పైకము అందక రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. నిర్వాసితులు కొత్త ఇల్లు కట్టించి ఇవ్వాలని కోరుతున్నారు. ఏలూరు కాల్వపైన వంతెన నిర్మాణం చేసి నిర్వాసితుల స్థలాల్లోకి వెళ్ళడానికి ఏర్పాట్లు చేయడానికి కూడా ప్రభుత్వం గురించి సిగ్నల్ ఇచ్చింది. పనులు వెంటనే చేపట్టాలని రాజకీయ పక్షాలు విన్నవి

స్తున్నాయి.

**హెల్త్ కార్డులు కూడా ఇవ్వాలి.. చిలకపాటి శంకరావు, రైతు.**

అమరావతి రైతులకు ఇచ్చినట్టే హెల్త్ కార్డ్స్ మా రైతులందరికీ ఇప్పించాలి. రైతులకు కౌలు. సిఆర్డీఏ ద్వారా ఆన్లైన్ పేమెంట్ చేయాలి. ఆరు ఏళ్ళుగా నగదు పెండింగ్ పెట్టారు. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా తమకు కేటాయించిన సి ఆర్ డి ఏ లోని ప్లాట్లను శుభ్రం చేసి అభివద్ధి చేయాలి.

**రైతుల బాధను అర్థం చేసుకోవాలి.**
**నాయని ప్రభాకర్‌రావు, గన్నవరం**

విమానాశ్రయ విస్తరణకు భూములిచ్చిన రైతులు బాధలను అర్థం చేసుకోవాలి. ఏళ్ల తరబడి ప్లాట్లు రాలేదు. కౌలు పరిస్థితి అలాగే ఉంది. కొంత మందికి ప్లాట్లు ఇచ్చారు అనుకుంటే కౌలు పడడం లేదు, ప్రభుత్వం న్యాయం చేస్తుందని భావిస్తున్నాం.

## పంట భూములకు దారి ఇవ్వాలని రైతుల వినతి

**ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** మండలంలోని రొయ్యూరు గ్రామంలోని రైతులు తమ పంట పొలాలకు దారి ఇవ్వడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన మోర్ల సత్యనారాయణ, లుక్కా నాంచారయ్య, మోర్ల వెంకటేశ్వరరావు, లుక్కా వాల్మీకి అను రైతులు శనివారం పాత్రికేయులను తమ పొలాల వద్దకు తీసుకువెళ్లి తమ ఆవేదనను తెలిపారు. అనాదికాలంగా తమ పొలాలలో పండించిన పంటల రవాణా, రాకపోకలు లుక్కా శ్రీనివాసరావు అనే రైతు సమీప పొలంలో నుంచి సాగేవి అని, గత సంవత్సరకాలం నుంచి ఈ దారిలో నుంచి నడవకుండా తన చేనుకు అడ్డంగా ఇనుప పెన్సింగ్ ఏర్పాటు చేశాడని రైతులు తెలిపారు. దీనిపై తాసిల్దారు కుసుమ కుమారి కి అర్జీల రూపంలో వినతిని అందించామని తెలిపారు. ఈ కాలంలో ఇనప పెంచింగ్ను ఏర్పాటు చేయడం వల్ల తమకు దారి లేకుండా చేయడం వలన తమ పొలాలలో సాగుచేసిన వరికుప్పలు నూర్చడానికి వీలు లేకుండా అలాగే ఉండిపోయాయని, దీనివలన కౌలు రైతులమైన తమకు ఇబ్బందిగాఉందని ఆవేదన చెందుతున్నారు. నూర్పిడి చేయకుండానే వరికుప్పలు తమ పొలాలలో అలాగే మగ్గుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పక్క పొలాల రైతులు తమ పంటలకు నీరు పెట్టుకోవడం వలన వరికుప్పల కిందకి నీరు చేరి పాడవుతున్నాయని మరోపక్క ఎలుకలు బెడద వలన నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు జోక్యం చేసుకుని తమ గోడును వినిపించుకుని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

కంచె వేశారని చూపిస్తున్న రైతులు

## పవన్‌పై వ్యాఖ్యలకు ఖండన

**ప్రజాశక్తి-కంకిపాడు :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ వ్యాఖ్యలను రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతపూడి గణేష్ తీవ్రంగా ఖండించారు. శనివారం తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని కానూరు జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. తప్పు చేసినవారికి శిక్ష తప్పదనే విషయం వైసిపి నాయకులు తెలుసుకోవాలని అన్నారు. పవన్ కళ్యాణ్‌పై ఆరోపణలు చేసిన దువ్వాడకు దమ్ము, ధైర్యం ఉంటే చేసిన ఆరోపణలను నిరూపించకగలగాలని, లేకపోతే తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు.

మాట్లాడుతున్న తాతపూడి గణేష్

## విద్యార్థులకు కంటి పరీక్షలు

**ప్రజాశక్తి-పమిడిముక్కల :** కంటిని జాగ్రత్తగా కాపాడుకో వాలని, కంటిచూపు అందరికీ ముఖ్యమని మచిలీపట్నం ప్రభుత్వ కంటి వైద్యులు భానుమూర్తి అన్నారు. శనివారం పమిడిముక్కల మండలంలోని చొరగుడి ఉన్నత పాఠశాలలో మూడు వందల మంది విద్యార్థులకు ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. వీరిలో 35 మందికి చికిత్స చేయాలని గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో కంటి లోపాలను గుర్తించి చికిత్స చేయించుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మిరెడ్డి రజని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య పరీక్షలు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ సి.ఎల్ వెంకటరావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరులోని జన్మభూమి మెడికల్ క్యాంపులో శనివారం వందలాది మంది రోగులకు వివిధ రుగ్మతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏలూరు సెయింట్ జోసెఫ్ డెంటల్ వారి వైద్యులు రోగులకు దంత వైద్య పరీక్షలు చేశారు. విజయవాడ సివిఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి వైద్యులు రోగులకు గుండె పరీక్షలు చేశారు. అవసరమైన రోగులకు ఉచిత మందులు పంపిణీ చేపట్టారు. అలాగే ఆదివారం విజయవాడ కామినేని హాస్పిటల్ వారు, హెూమియో వైద్యులు, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారు తమ వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించనున్నారని డాక్టర్ సి ఎల్ వెంకటరావు పేర్కొన్నారు.

## సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపించాలి : గౌతం

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అసెంబ్లీ సమావేశాలలో తన గళం విప్పాలని వైసీపీ అభిమాని యువ నేత బడే గౌతం కోరారు. శనివారం ఆయన అవనిగడ్డలో విలేకరులతో మాట్లాడుతూ ఈసారి అసెంబ్లీ సమావేశాలు సుదీర్ఘకాలం జరగనున్నందున నియోజకవర్గంలో ప్రధాన సమస్యలైన అవనిగడ్డ-కోడూరు, నాగాయలంక-కోడూరు, మోపిదేవి నుండి వెంకటాపురం, రామానగరం నుండి ఘంటసాల ఇలా ఎన్నో ప్రధాన రహదారులు అధ్వాన స్థితిలో ఉన్నాయన్నారు. గత కొన్ని నెలలుగా కనిపించకుండా పోయిన అవనిగడ్డకు చెందిన చిన్నారి దివ్య మిస్సింగ్ కేసును, డాక్టర్ కోట శ్రీహరి రావు హత్య కేసు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు, పంట కాలువల ప్రధాన డ్రైన్ల ఆధునికరణ, కోడూరు నాగాలంక మండలాల్లో వేలాది ఎకరాలు పంట భూమి ఉప్పు నీటి ముంపుకు కారణం అవుతున్న అవుట్ పాల్ స్లూయిసుల కు నూతన గేట్ల నిర్మాణం తదితర సమస్యల పట్ల అసెంబ్లీలో ఎమ్మెల్యే తమ గళాన్ని వినిపించాలన్నారు.

## 31లోపు పన్నులను చెల్లించండి

**ప్రజాశక్తి - గుడివాడ :** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి 31వ తేదీ నాటికి ముగియనుందని, పురపాలక సంఘానికి చెల్లించాల్సిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను, కుళాయి పన్నులను వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం, ఇతర శెలవు దినాల్లో కూడా పురపాలక సంఘం కార్యాలయంలో పన్నుల వసూళ్ళ కౌంటర్ తెరిచే ఉంటుందని, పురపాలక సంఘం అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కమీషనర్ శ్రీనివాసరావు కోరారు.

## మహిళా హ్యాండ్‌బాల్ పోటీలకు కృష్ణా యూనివర్సిటీ జట్టు

**ప్రజాశక్తి - వన్‌టౌన్ :** ఈ నెల 3వ తేదీ నుండి పెరియార్ యూనివర్సిటీ సేలం, తమిళనాడు రాష్ట్రంలో జరిగే దక్షిణ భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా హ్యాండ్‌బాల్ పోటీలకు కృష్ణా యూనివర్సిటీ మహిళా హ్యాండ్‌బాల్ జట్టు పాల్గొనబోతుందని కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాల హ్యాండ్ బాల్ పోటీల చైర్‌పర్సన్, కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఈ జట్టుకు మేనేజర్‌గా తమ కళాశాల క్రీడా విభాగాధిపతి డి.హేమచంద్రరావు వ్యవహరిస్తారని ఆమె తెలిపారు. ఈ జట్టులో వివిధ కళాశాలల నుండి వచ్చిన ఉత్తమ క్రీడాకారిణిలను ఎంపిక చేసినట్లు తెలిపారు. జట్టులోని సభ్యులు కెబిఎన్ కళాశాల నుండి బి.లోకేశ్వరి, సిహెచ్. ద్వారకేశ్వరి, టి.అరుణ నాగ దుర్గ, బి.సత్య, జీ మానస, వి.సుప్రియ, ఆంధ్రా లయోలా కళాశాల నుండి డి.విజయలక్ష్మి, కె.గోత్రిని, బి సుమశ్రీ, సిద్ధార్థ మహిళా కళాశాల నుండి వి.వర్షిణి, సిహెచ్.భవ్య శ్రీ, డాక్టర్ లకిరెడ్డి హనీమిరెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల మైలవరం నుండి ఎస్‌డి.జాస్మిన్, ఎన్.లీల పద్మజ, ఎస్‌పిఎంహెచ్ కళాశాల మచిలీపట్నం నుండి కె.మహాలక్ష్మి, వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నున్న నుండి కె.శ్రీవిద్య ఎంపికైనట్లు ఆమె తెలిపారు.

## క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్ళాలి

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే జీవితంలో సైతం గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించగలరని, చదువుతో పాటు ఆటలు జీవితంలో భాగంగా చేసుకోవాలని డాక్టర్ ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సాయి సుధాకర్ అన్నారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థుల అభినందన సభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సాయి సుధాకర్ మాట్లాడుతూ కష్టపడి కాకుండ ఇష్టపడి చదవడం, క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంచుకోవడం వల్ల విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం చేయడం వల్ల మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతారన్నారు. అలాగే క్రీడలను కూడా జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఏలూరు జిల్లా పత్తిపాడులోని ఎఎస్ఆర్ హోమియోపతి వైద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 24 నుండి 26 వరకు మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి స్పోర్ట్ అండ్ గేమ్స్ మీట్ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు వాలీబాల్, రన్నింగ్, షార్ట్ పుట్, లాంగ్ జంప్ తదితర విభాగాల్లో ప్రతిభ చూపి బహుమతులు అందుకోవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీయార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం స్పోర్ట్ సెక్రటరీ డాక్టర్ ఈ. త్రిమూర్తి, డాక్టర్ ఎన్ఆర్ఎస్ ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ నిర్మలా జ్యోతి బాయి, కోలా విజయ కుమారి, స్పోర్ట్ ఇన్చార్జి డాక్టర్ డి. అనిల్ కుమార్, అధ్యాపకులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అడుగడుగునా అధికార దుర్వినియోగం జరిగింది. అధికార కూటమి ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలిచ్చింది. కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గత నెల 27న (గురువారం) జరగగా, ఓట్ల లెక్కింపు గుంటూరు ఎ.సి కళాశాలలో ఈ నెల 3 (సోమవారం)న జరుగుతుంది. మొత్తం 25 మంది పోటీ చేయగా, పిడిఎఫ్ తరుపున కె.ఎస్ లక్ష్మణరావు, కూటమి తరుపున మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పోటీ చేసిన విషయం తెలిసిందే. అయితే ఉమ్మడి కృష్ణా జిల్లాలో, ముఖ్యంగా ఎన్‌టిఆర్ జిల్లాలో పోలింగ్ జరిగిన తీరును పరిశీలిస్తే అధికార కూటమి నేతలు ఏ విధంగా భరితెగించారో విధితం అవుతుంది. ఈ ఎన్నికల ప్రక్రియలో ఓట్లు నమోదు (ఎన్‌రోల్), ప్రచార సరళి, అధికార యంత్రాంగంపై తీసుకొచ్చిన వత్తిడి.. ఇలా ప్రతి దశలో చోటు చేసుకున్న సంఘటనలను పరిశీలిస్తే అధికార కూటమి ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా అపహస్యం పాలుచేసిందో విధితమవుతుంది. గడిచిన ఎనిమిది మాసాల కూటమి ప్రభుత్వం పాలనకు ఎమ్మెల్సీ ఎన్నికలు ఒక "రిఫరెండం" లాంటివని వెల్లడించడం తెలిసిందే. అయితే నామినేషన్ వేసిన దగ్గర నుంచి పోలింగ్ జరిగే రోజు వరకూ కూడా గ్రాడ్యుయేట్ ఓటర్ల నుంచి పిడిఎఫ్ అభ్యర్ధి కె.ఎస్ లక్ష్మణరావుకు వస్తున్న ఆదరణ, మద్దతుకు... కూటమి ప్రభుత్వం, అభ్యర్ధి ఆలపాటి రాజా, కూటమి పార్టీల నేతలు గంగవెర్రులెత్తి, అమ్ముల పొదిలోని ఆయుధాలన్నింటినీ బయటకు తీసి పోలింగ్ నాడు ప్రయోగించారు. ఈ ఎన్నికల్లో గెలవకపోతే ఎక్కడ తమ పరువు పోతుందేమోననే ఆలోచనతో అధికార కూటమి, ఆ పార్టీల అభ్యర్ధి అటు ఓటర్లు, ఇటు అధికారులపై సామ, దాన, దండోపాయాలను ప్రయోగించారు. ఈ క్రమంలోనే పోలింగ్ రోజున కూటమి నేతలు అధికారం అండతో రెచ్చిపోయి, యధేచ్ఛగా రిగ్గింగ్‌కు పాల్పడ్డారు. అడుగడుగునా అధికారాన్ని దుర్వినియోగానికి పాల్పడ్డారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారు. పిడిఎఫ్ అభ్యర్ధి ఏజెంట్లను బెదిరించారు. అంతేగాక వారిపై దాడులకు పూనుకున్నారు. వారికి పలు రూపాల్లో ఎరవేసే ప్రయత్నం చేశారు. ఈ ఎన్నికల తొలి నుంచి పరిశీలిస్తే అర్హత లేని వారిని సైతం అనేక మందిని ఓటర్లుగా ఎన్‌రోల్ చేయించారు. ఒకే పేరు, ఒకే డోర్ నెంబర్‌తో పదుల సంఖ్యలో ఓట్లు నమోదు చేశారు. అధికార యంత్రాంగాన్ని

### వీక్షణం

ఉపయోగించి ఓటర్లకు సంబంధించిన ఫోన్ నెంబర్ల దగ్గర నుంచి అన్ని రకాల సమాచారాన్ని సేకరించారు. దాని ఆధారంగా నిబంధనలకు విరుద్ధంగా విపరీతమైన ప్రచారం చేశారు. ప్రత్యర్ధి అభ్యర్ధిపై లేనిపోనీ ప్రచారం నిర్వహించారు. కూటమి నేతలు చివరకు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. తమకు అనుకూలంగా పోలింగ్ జరుపుకునేందుకు వీలుగా పోలింగ్ బూత్‌ల్లో, పోలింగ్ ఏరియాల్లో అధికార పార్టీ అభ్యర్ధికి అనుకూలమైన అధికారులను, సిబ్బందిని వేయించారు.. అంతేగాక ఓటమి భయంతో పిడిఎఫ్ అభ్యర్ధిపై లేనిపోనీ దుష్ప్రచారాన్ని ఓటర్లలోకి తీసుకెళ్లారు. ప్రధాన ప్రతిపక్షం పోటీచేయడం లేదని, ఆపార్టీ కూడా పిడిఎఫ్ అభ్యర్ధికి ఓట్లు వేస్తున్నారనే చర్చకు పెట్టడం తెలిసిందే. కూటమి అభ్యర్ధి పలురూపాల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారనే చర్చ జరిగింది. అక్కడక్కడ గిఫ్ట్‌లు కూడా ఇచ్చారనే ప్రచారం జరిగింది. కూటమి అభ్యర్ధి తరుపున పని చేసిన పోలింగ్ ఏజెంట్లు పలు రూపాల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారనే విమర్శ వ్యక్తం అయింది. ఓటింగ్ చేయించుకోవడానికి అనుకూలంగా ఉందనుకున్న చోట అధికారులను లోబరుచుకొని సైలెంట్‌గా శిభిరాల దగ్గర నుంచి పోలింగ్ బూత్‌ల వరకు ఓటర్లను తీసుకెళ్లి పోలింగ్ జరిపించడం జరిగింది. అనుకూలంగా లేదనుకున్న చోట్ల ప్రత్యర్ధి ఏజెంట్లను భయభ్రాంతులకు గురి చేసి, రిగ్గింగ్‌కు పాల్పడటం తెలిసిందే. ప్రశాంతంగా జరగాల్సిన ఎన్నికలను సైతం ఓటర్లను, సిబ్బందిని, ప్రత్యర్ధి ఏజెంట్లను భయభ్రాంతులకు గురి చేసి, ఓట్లు వేయించడం జరిగింది. చోటు చేసుకున్న అక్రమాలతో పోలింగ్ శాతం అమాంతంగా పెరిగింది. ముఖ్యంగా విజయవాడ వన్‌టౌన్‌లోని గాంధీజి మునిసిపల్ హైస్కూల్‌లోని పోలింగ్ బూత్‌ల దగ్గర నుంచి భవానీపురం ఆర్టీసి ట్రైనింగ్ కళాశాలలో, ఇతర పోలింగ్ బూత్‌ల్లో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న నేతృత్వంలో కూటమి నేతలు యధేచ్ఛగా ప్రత్యర్ధి ఏజెంట్లపై దాడులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేసి, అనేక బూత్‌ల్లో రిగ్గింగ్‌లకు పాల్పడిన విషయం మీడియాలో కథనాలు వచ్చిన విషయం తెలిసిందే. ఇదే విధంగా ఎన్‌టిఆర్ జిల్లాలోని నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట, మైలవరం, పెనుగంచిప్రోలు తదితర ప్రాంతాల్లోని పోలింగ్ బూత్‌ల్లోకి కూటమి నేతలు చొరబడి దొంగ ఓట్లు వేయించారనే ప్రచారం జరిగింది. కృష్ణాజిల్లాలోని గుడివాడ, కోడూరు తదితర ఏరియాల్లో కూడా కూటమి నేతలు దొంగ ఓట్లు వేయించారనే చర్చ జరిగింది. అధికారపార్టీ నేతలు యధేచ్ఛగా అధికార దుర్వినియోగానికి పాల్పడి, రిగ్గింగులు చేసి, దొంగ ఓట్లు వేయించినా పోలింగ్ అధికారులు, పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారనే విమర్శ వినిపిస్తుంది. పోలింగ్ సందర్భంగా చోటు చేసుకున్న రిగ్గింగ్‌లు, దొంగ ఓట్ల నమోదు, ప్రత్యర్ధి ఏజెంట్లపై చోటు చేసుకున్న దాడులపై సమగ్ర విచారణ చేసి, కఠినంగా శిక్షించాలని సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోయి సత్యబాబు జిల్లా కలెక్టర్ పేరుతో డిఆర్‌ఒకు శుక్రవారం వినపతిత్రం అందజేసిన దాని ప్రకారం... పోలింగ్ సందర్భంగా కూటమి నేతలు జిల్లాలో జరిపిన ఆగడాలు ఏ స్థాయిలో ఉన్నాయో విధితమవుతున్నాయి.

**- విహెచ్ఆర్**

నందిగామలో పరీక్ష సెంటర్‌కు చేరుకున్న విద్యార్థులు

# ఇంటర్ పరీక్షలు ప్రారంభం

## పలుచోట్ల ఇరుకు గదుల్లో నిర్వహణ - సౌకర్యాల లేమితో విద్యార్థుల ఇక్కట్లు

విజయవాడలో కెబిఎన్ కళాశాల వద్దకు చేరుకున్న విద్యార్థులు

**ప్రజాశక్తి - గంపలగూడెం :** శనివారం ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షల్లో 283 మంది విద్యార్థులకు 270 మంది హాజరైనట్లు స్థానిక ప్రభుత్వ కళాశాల కస్టోడియన్ జి.అనురాధ తెలిపారు. 13 మంది గైర్హాజరుగా పేర్కొన్నారు. **కంచికచర్ల :** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు కంచికచర్ల మండలంలో శనివారం ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. కంచికచర్ల మండలంకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇమాక్యులేట్ కాలేజ్, అక్షర జూనియర్ కాలేజ్, కీసరలోని బిజెటి కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 185 మంది విద్యార్థులకు గానూ 170 మంది విద్యార్థులు హాజరు కాగా 15 మంది గైర్హాజరయ్యారు. ఇమాక్యులేట్ జూనియర్ కళాశాలలో 191 మంది గానూ 185 మంది హాజరు కాగా ఆరుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. కీసర బిజెటి కళాశాలలో 206 మందికి గానూ 199 మంది హాజరుకాగా ఏడుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారు. అక్షర జూనియర్ కళాశాలలో 295 మందికిగానూ 275 మంది హాజరు కాగా 20 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలకు సంబంధించిన అధికారులు తగిన ఏర్పాట్లు చూసారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. **తిరువూరు :** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు తిరువూరు లో 1147 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎగ్జామినేషన్ కస్టోడియన్ వెంపాటి నూతన ప్రసాద్ తెలిపారు. తిరువూరులో నాగార్జున, శ్రీనిధి, ప్రభుత్వ, సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలకు మొత్తం 1203 మంది విద్యార్థులకు గానూ 1147 మంది పరీక్షలకు హాజరవగా 56 మంది గైర్హాజరైనట్లు చెప్పారు. మొదటిరోజు తెలుగు, హిందీ, సంస్కృతం సబ్జెక్టులకు పరీక్ష జరిగినట్లు చెప్పారు. **మైలవరం :** ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. మైలవరంలోని మూడు కళాశాలలో సెంటర్లు అధికారులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 235 మందికి 22 మంది ఆబ్సెంట్ అయినట్లు చీఫ్ సూపరిండెంట్ పి రాధాకృష్ణ తెలిపారు. ఎస్‌విఆర్‌జి కళాశాలలో 185 మందికి ఐదుగురు ఆబ్సెంట్ అయినట్లు ఆ కళాశాల సూపరిటెండెంట్ శారా తెలిపారు. లిటిల్ ఫ్లవర్ కళాశాలలో 140 మందికి ఐదుగురు ఆబ్సెంట్ అయినట్లు ఆ కళాశాల సూపరిండెంట్ సుభాషిని తెలిపారు. ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకున్నారు. విద్యార్థులకు మంచి నీటి సౌకర్యం కల్పించారు. ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులున్నారు. సిఐ చంద్రశేఖర్ పరీక్షా కేంద్రాల వద్ద పర్యవేక్షించారు. **నందిగామ :** ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా నందిగామలో పలు కాలేజీలలో ఇరుకు గదుల్లో ఎగ్జామ్స్ రాయిస్తున్నారు. క్రీడలకు స్థలం లేదు. విద్యార్థులకు మంచి లైబ్రరీ లేదు. బాలురు మూత్రవిసర్జన బయట రోడ్లు మీద చేస్తున్నారు. ఇన్ని అవలక్షణాలు ఉన్న నందిగామ కాలేజీలలో జరుగుతున్నాయి. ఇంటర్ బోర్డు కాలేజీ బయట ఎగ్జామ్ రాసే వారికి ఎలాంటి ఏర్పాట్లు చేయటం లేదు. ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా కాలేజీలకి అనుమతి ఎలా ఇచ్చారనేదానిపై నందిగామ ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. ప్రైవేటు కాలేజీలు పిల్లలు వద్ద వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ పరీక్ష కేంద్రాలకు మాత్రం ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా రిక్వెస్ట్ లెటర్ పెట్టి తెప్పించుకోవటం వెనుక పెద్ద తతంగమే నడుస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంటర్ బోర్డుకి వారి నిర్వహించే ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్‌కి, నందిగామ పట్టణంలో ఇంటర్ ఎగ్జామ్స్‌కి సెంటర్లు ఏర్పాటు చేసుకున్న కాలేజీల యాజమాన్యం నందిగామ చందర్లపాడు ఎంఇఒలకు ఇన్విజిలేటర్‌లుగా ప్రాథమిక ఉన్నత విద్య పాఠశాల నుండి ఏ అధికారిక ఉత్తర్వులు ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్లుగా తీసుకున్నారని పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ప్రైవేట్ ఇంటర్ కాలేజీల ఎగ్జామినేషన్లకు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులని ఇన్విజిలేటర్లుగా నియమిస్తే అప్పటి విద్యాశాఖ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ అసలు ఇంటర్మీడియట్ బోర్డుకు సంబం ధించిన ఎగ్జామ్స్‌కి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఎందుకు ఇన్విజిలేటర్‌గా వెళ్తున్నారని ఆగ్రహించి రాష్ట్రవ్యాప్తంగా అప్పటివరకు ప్రైవేట్ ఇంటర్ కాలేజీలలో నియమించిన వారిని మొత్తాన్ని వెనక్కి తీసుకొచ్చారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.